18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 30 డిసెంబర్ 2024 | పేజీలు 14

గురుకుల పాఠశాలల్లో
# అదనపు సీట్లు కేటాయించండి

నసనకోట ఎంజేపి పాఠశాలను జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేయండి

ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

03

**వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతను కలసిన ఎంజేపీ సెక్రటరీ కృష్ణమోహన్**

రాప్తాడు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో గురుకుల పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి ప్రతి తరగతికి అదనపు సీట్లు కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ జిల్లా పర్యటనలో భాగంగా



మాజీ మంత్రి పేర్ని నానికి
# జేసీ సవాల్

**పేదల బియ్యం దొంగతనానికి పాల్పడకపోతే నీ నిజాయితీని నిరూపించుకో అంటూ మాజీమంత్రి పేర్ని నానికి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సవాలు విసిరారు. రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నానిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.**

- పేదల బియ్యాన్ని దోచుకునేందుకు సిగ్గు లేదా ?
- నారా చంద్ర బాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నారా భువనేశ్వరి, నారా లోకేష్ ల ఆవేదన కనిపించలేదా..
- కొల్లు రవీంద్ర, అచ్చం నాయుడులపై అక్రమంగా అరెస్టు చేసినప్పుడు గుర్తు రాలేదా..
- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీత ప్రభాకర్ రెడ్డి ధ్వజం





అనంతపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నాని తన సమావేశంలో అతని ముఖంపై ఒక రక్తపు చుక్క కూడా లేకుండా తొలిసారి చూశానని తెలిపారు. అర్ధరాత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు వారి కుటుంబం పడిన ఆవేదన మీకు కనిపించలేదా.. ఉదయం అరెస్టు చేస్తే మీకు ఏదైనా ఇబ్బంది ఎదురయ్యేదా అంటూ ప్రశ్నించారు. ఆయన వయస్సును కూడా లెక్కచేయకుండా కేవలం కక్ష సాధింపు చర్యతో నీచమైన రాజకీయాల ను చేశారంటూ మండిపడ్డారు. తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన నేపథ్యంలో తన కుటుంబం ఎంత ఇబ్బంది పడింది. వాహనాల కేసులో తన కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేసినప్పుడు ఆవేదన మానసిక క్షోభ కనిపించలేదా అంటూ ప్రశ్నించారు. నా భార్యపై 12 కేసులను నమోదు చేశారన్నారు. ఆనాడు మీకు ఈ వ్యవహారం అర్థం కాలేదా... తన కుటుంబం ఎంతటి మానసిక క్షోభను అనుభవించిందో మీకు తెలియ రాలేదా అంటూ తీవ్ర స్థాయిలో ఆయన మండిపడ్డారు. గత ఐదేళ్ల కాలంలో మహిళలపై కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు బనాయించి తమను అరెస్టు చేసినప్పుడు

04

## జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**31-12-2024 తేదీ రాత్రి జిల్లా కేంద్రం, ఇతర ముఖ్య పట్టణాలలో పోలీసుల ఆంక్షలు ఇవే...**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: జాతీయ రహదారులు, మిగితా రహదారులు, పబ్లిక్ స్థలాలలో వేడుకలు అనుమతించ బడవు.. టపాసులు కాల్చడం నిషేధం. మద్యం మత్తులో వాహ నాలు నడపరాదు. విచక్షణ రహితంగా, స్పీడ్ గా బైక్, కారు, ఇతర వాహనాలు నడిపి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దు. అలాంటి రైడర్స్ పై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను మరియు రెస్టారెంట్లు బార్‌లను నిర్ణీత సమయంలో మూసివేయాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా అనంతపురంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు చేపట్టనున్నారు. రోడ్లపై యువత మద్యం సేవిస్తూ, వీధుల్లో నడుస్తూ, బైక్స్ పై తిరుగుతూ ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడడం, కామెంట్ చేయరాదు. ముఖ్యంగా మహిళలు / బాలికలపై కామెంట్ / టీజింగ్ లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా

మిగతా 2లో



## అపరిశుభ్రతకు నిలయం.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఎటు చూసినా చెత్తాచెదారం అన్నం నిలువలుతో ఆసుపత్రి ప్రాంగణం అధ్వాన్నంగా మారింది. పర్యవేక్షించాల్సిన అధికా రులు కేవలం ఆయా విభాగాలను పరిశీలించి కార్యాలయాల కు చేరుకుని ఆసుపత్రి పరిశుభ్రతను గాలికొదిలేశారు. దీంతో అపరిశుభ్రతకు నిలయంగా మారింది. శానిటేషన్ వర్కర్లు కేవలం చెత్తాచెదారాన్ని తొలగించి ఒక చోట డంపు చేసి వదిలేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాలలో డంపు చేసిన చెత్త దుర్వాసనలు వెదజల్లుతుంది. ఉన్నతాధికారులు పట్టించుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రధానంగా ఔట్ పోస్ట్ సమీపంలో అపరిశుభ్రత నెలకొని ఉంటుంది.



మృతి చెందిన సీనియర్ న్యాయవాది శేషాద్రి

అనంతలో...
## న్యాయవాదుల ఆందోళన ఉద్రిక్తం

**ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద వందలాదిగా బైఠాయింపు**

**న్యాయవాది బివి శేషాద్రి మృతికి కారకులైన దోషులను శిక్షించాలని డిమాండ్**

**ఎట్టికేలకు రాత్రి సమయంలో ప్రారంభమైన పంచనామా?**

**పోలీసులు వర్సెస్ న్యాయవాదులుగా సాగిన ఘటన**

08

నూతన సంవత్సర వేడుకలు
## ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి

**ఎస్పీ వి.రత్న**

**30పోలీస్ యాతంతంతంతక్ట్ అమలులో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు**



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. 30పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని, ప్రజలందరూ కూడా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి రత్న హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖీ చేపట్టున్నదున అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలలో బాగంగా డిసెంబర్ 31 రాత్రి యువకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అదే విదంగా కొంత మంది మద్యం మత్తులో గ్రూప్‌లుగా ఏర్పడి గొడవలు జరిగి శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని దృష్టిలో ఉంచుకొని నూతన సంవత్సర వేడుకలలో ప్రజలు పాటించవలసిన నియమ నిబందనలను

మిగతా 3లో

## జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు. స్నేహపూర్వక వాతావరణం లో సన్నిహితులతో మరియు కుటుంబ సభ్యుల తో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచన చేస్తున్నారు. నిబంధనలకు లోబడి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి. 31 వ తేదీ రాత్రి నుండీ ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నారు. ఎక్కువ శబ్దాలు వచ్చే డీజే సౌండ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తాం. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. డ్రంకన్ డ్రైవ్ పై పక్కాగా చర్యలు. ద్విచ్రవాహనాల సైలెన్సర్ లు తీసేసి, విన్యాసాలు చేస్తూ అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం. తల్లిదండ్రులు నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రజా శాంతికి విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నాము. జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి 01:00 గంటలోపే ముగించాలి. ఆ తర్వాత ఏ విధమైనటువంటి వేడుకలు అనుమతించ బడవు. క్రొత్త సంవత్సర వేడుకలు ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అంతటా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుంది. సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ల వద్ద నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు,ఊరేగింపులు నిర్వహించరాదు.

## మార్కెట్లు సంతల ప్రైవేటీకరణ ఆపాలని, జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం రద్దు చేయాలి

**ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు డిమాండ్**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మార్కెట్లు సంతల ప్రైవేటీకరణ ఆపాలని, జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం రద్దు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ అనాదిగా నిర్వహించే సంతలపై మోడీ ప్రభుత్వం కన్ను పడిందని క్రమేపి ప్రైవేటీకరించేందుకు కార్పొరేట్ల హస్తగతం చేసేందుకు బిజెపి సర్కార్ పూనుకోవడం దుర్మార్గం అని, దేశ వ్యాప్తంగా రాష్ట్రంలో సంతలు మార్కెట్లను అగ్రి బిజినెస్ సెంటర్లుగా మారుస్తామని జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం పేరిట రూపొందించిన ఫ్రేమ్ వర్క్ లో స్పష్టం చేసి, రాష్ట్రంలో సంతలు మార్కెట్లను ఆదానీ అంబానీలకు కట్టపెట్టడానికి రాష్ట్రాలకు పంపిన ముసాయిదా పాలసీలో రైతులకు నష్టం చేసే ప్రతిపాదనలు చేసిందని, మార్కెట్లలలో రైతులు వ్యవసాయ కార్మికులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడం సాంప్రదాయంగా వస్తున్నది. ఇప్పటికే స్థానిక వ్యాపారులు దళారుల పాత్ర సంతల్లో ఉంటుంది. ప్రైవేటీకరణ చేస్తే చిన్న వ్యాపారులకు కూడా నష్టం జరుగుతుంది కావున రైతులకు నష్టం చేసే కేంద్ర ప్రభుత్వం పంపిన జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు నష్టం చేసే జాతీయ మార్కెట్ విధానం అమలకు పూనుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు.



## జాతరలో ఎమ్మెల్యే అమిలినేని



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జంబుగుపల గ్రామంలో ఆదివారం జరిగిన అవులజాతర కార్యక్రమంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేదర్ బాబు ముఖ్యఅధితిగా పాల్గొని ప్రత్యేక పూజకార్యక్రమం నిర్వహించారు. జంబగుంపుల గ్రామం లో మొదటిసారి యాదవులు ఏర్పాటుచేసిన ఆవుల జాతర కార్యక్రమాని గ్రామ స్తుల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపి రమేష్,టీడీపీ సీనియర్ నేత మోరేపల్లి మల్లికార్జున పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ ధనుంజయ, మాజీ వైస్ ఎంపీపీ రవి, స్థానిక టీడీపీ నాయకులు హనుమంత రాయుడులు ఘనస్వాగతం పలికారు. మండల కేంద్రంలోని మాజీకోఆప్షన్ సభ్యులు తాహిర్ ఆహ్వానం మేరకు తహిర్ స్వగృహనికి వచ్చిన ఎమ్మెల్యే తేనేటివిందు ని స్వీకరించి తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను పలకరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ నాయకులు సజ్జల మల్లికార్జున, పెద్ద నరసింహప్ప, రఘువేంద్ర బాబు, కుందుర్పి మండ్లి చెరువు చెర్మెన్ రామమూర్తి నాయుడు, వైబి ఓబయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పంచాయతీ అభివృద్ధిపై

## నిర్లక్ష్యం ఏంటి సెక్రటరీ గారు..

**- ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు వచ్చినా మీరు మారరా...**

**- కోమలి గ్రామస్తులు సుంకర పెద్దిరాజు**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** గ్రామంలో అనధికార లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యం ఏంటో అర్థంకావలేదని తాడిపత్రి మండల పరిధిలోని కోమలి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కోమలి గ్రామస్తుడైన సుంకర పెద్దిరాజు గ్రామంలో అక్రమలే అవుట్ల వ్యవహారం పై శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకోమలి గ్రామంలో సర్వేనెంబర్ 91, 92, 101, 197,157 లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ల్యాండ్ కన్వర్షన్‌తో లే అవుట్లు వేయడం జరిగిందన్నారు.అయితే పంచాయతీ అధికారుల నుండి ఎటువంటి అప్రూవల్ తీసుకోకుండా గత ప్రభుత్వం లో వైసీపీ నేతలు అన్నదండలతో అక్రమంగా లే అవుట్ వేయడం జరిగిందన్నారు. పంచాయతీ అభివృద్ధి కోసం 10% భూమిని కేటాయించాలి, లేదా ఆ విలువను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు నిబంధనలు ఉల్లంఘించి లేఅవుట్లు వేయడం జరుగుతుందన్నారు.ఈ సమస్యపై గత 16వ తేదీజిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని,జిల్లా కలెక్టర్ తాడిపత్రి తాసిల్దార్ కు ట్రాన్స్ఫర్ చేయడంతో ఆయన స్పందించి కోమలి సెక్రటరీకి సమస్యపై చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు.సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారని పలుమార్లు గ్రామస్తులు సెక్రెటరీని అడిగితే ఆయన తీరు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అసలు ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన మీరు మారరా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో ఆయన లావాదేవీలు బాగా జరిపినట్లు ఇట్లే అర్థమవుతుందని, అన్నారు. పంచాయతీ అభివృద్ధికి పంగనామాలు పెట్టి కాలం గడుపుతున్న ఈ సెక్రటరీ పై అధికారులు చర్యలు తీసుకుని గ్రామ అభివృద్ధి పై సహకరించాలని ఆయన కోరారు.

### ఏళ్లు గడుస్తున్నా..

## పూర్తికాని భవన నిర్మాణాలు

**హీరేహాళ్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు పూర్తయ్యేది ఎన్నడు?**

**విద్యార్థులకు కిందే కూర్చుని బోధన చేస్తున్న పట్టించుకోని అధికారులు**

**విద్యాశాఖ అధికారుల తీరు శోచనీయం అంటున్న విద్యార్థుల తల్లితండ్రులు**





**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఏళ్లు గడుస్తున్నా ఉన్నత పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణాలు బేస్ మెంట్ దశలోనే ఉండిపోయాయి. వివరాల్లోకి వెళితే డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణాలకు అప్పటి ప్రభుత్వం 2020-2021 సంవత్సరంలో నాబార్డ్ నిధులు కింద రూ. 1. 60 కోట్లు కేటాయించింది. అయితే ఏళ్లు గడుస్తున్న అదనపు గదుల భవన నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు , వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదనపు గదులు పూర్తి కాకపోవడంతో బోధన విద్యార్థులకు చెట్ల కిందనే విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో దాదాపు 1200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో మొత్తం గదులు మొత్తం 24 గా ఉండగా, స్టోర్, ఇతర సామాగ్రి కోసం కేవలం వాడుకంలో 17 గదులు మాత్రమే ఉన్నాయి.ఈ నేపథ్యంలో గదుల కొరత ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ కోచాన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి. కనీసం ఐదు సంవత్సరాలు దాటుతున్న బేస్ మెంట్ దశలోనే అదనపు గదులు నిర్మాణం చేపట్టడం శోచనీయమన్నారు. ఈ ప్రాంతం కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో విద్యాశాఖ అధికారులు అలసత్వం, అనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో అయినా అదనపు గదులు నిర్మాణాలు మొదలు పెట్టారా? అనే ఆశతో విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం మారి ఆరు నెలలు పూర్తి అయినప్పటికీ భవన నిర్మాణాలకు దిక్కుతోచని స్థితిలో బేస్మెంట్ దశలో ఉన్నట్లు అర్థమవుతుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికైనా అదనపు గదుల భవన నిర్మాణాలు పూర్తి చేశారా? అని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి, అదనపు గదుల భవన నిర్మాణాలు పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని పురాతన బూదగవి సూర్యనారాయణ స్వా మి ఆలయంలో కొలు వైన ఆదిత్యునికి అర్చ కులు ప్రకాష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆదివారం వేకువ జామునే సూర్య నారాయణ స్వామి మూలమూర్తికి పంచామృతా భిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశిష్ట పూజలు జరిపా రు. తదుపరి భక్తులకు ఆదిత్యుని దర్శన భాగ్యం కల్పించి, వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి వారికి తీర్థ ప్రసాదాలను అంద జేశారు. సూర్యనారాయణ స్వామి దర్శనార్థం పలు ప్రాం తాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో అధితున్ని ఆదివారం సూర్యుడు ఉదయిస్తున్న సమయాన దర్శించుకుని స్వామికి తైలాభిషేకం జరిపి, విశిష్ట పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఇక్కడి భక్తుల విశ్వాసం. అయితే స్వామి దివ్య దర్శనం కోసం ప్రతి ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భ క్తులు విశేషంగా తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ఆనవాయితీ. సూర్య దేవాలయం చెంతనే కొలువుదీరిన మహా శివునికి అర్చకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. లింగ రూపంలో వెలసిన పరమేశ్వరునికి ఉదయాన్నే రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు భక్తులకు మహా శివుని దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహా శివుని ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**-ఐదుగురు అరెస్ట్ -48 వేలు నగదు స్వాధీనం**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీ సులు ఆదివారం దాడులు నిర్వ హించారు. తాడిపత్రి మండల పరిధిలోని ఊరు చింతల గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదు మందిని సీఐ శివ గంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణిబాబు తన సిబ్బందితో కలిసి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపా రు. అలాగే వారి వద్ద నుండి 48వేలు నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.

## రైలు కింద పడి యువకుడు మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కల్లూరు రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి సింగనమల నియోజకవర్గం సింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన చలపతి అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. దీంతో రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉదయం రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులకు సమాచారం అందింది. దీంతో రైల్వే ఎస్సై వెంకటేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విషయాన్ని తెలియజేయడంతో మృతి చెందిన మృతుడు కళ్ళుమడి గ్రామానికి చెందిన చలపతిగా గుర్తించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## దివ్యాంగులకు ప్లేట్లు, గ్లాసులు వితరణ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం గుంతకల్లు పట్టణంలోని పాత బస్టాండ్ నందు శ్రీ పోలేరమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు టి దొడ్డప్ప సభ అధ్యక్షతన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో గుత్తి, గుంతకల్లు, పామిడి ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు పాల్గొన్నారు. వారికి ప్లేట్లు గ్లాసులు మరియు 100 రూపాయలు ఇస్తూ భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 500 పైగా దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుంతకల్లు వన్ టౌన్ సిఐ మనోహర్, మోటార్ వాహనాల తనిఖీ అధికారి రాజా బాబు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ దొడ్డప్ప నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అమోఘమని పేర్కొన్నారు. అంగవైకల్యం అనేది మనిషికే కానీ మనసుకు కాదని సహజంగా సకలాంగుల కంటే విభిన్న ప్రతిభావంతులకు మానసిక స్థితి దృఢంగా ఉంటుందని వికలాంగులకు అవసరమైన తోడ్పాటు అందిస్తే ఎటువంటి



విజయనగైనా సాధించగలరని వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం వికలాంగుల హక్కుల చట్టం 2016ను రూపొందించిందని వికలాంగులపై ఎవరైనా వివక్షత చులకన చూపిన వారిని నిర్లక్ష్యం చేసిన సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు దాత మేస్త్రి దొడ్డప్పని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వన్ టౌన్ ఎస్ఐ కొండయ్య, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాఘవేంద్రప్ప, కసాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సమాజ సేవకులు చిట్టిబాబు, మల్లికార్జున, షేక్షావలి, బ్లడ్ తోవి బసవ తోవి విజయ్ ఎస్కే సయ్యద్, పీరా, టీచర్ మల్లికార్జున, టీచర్ పంపపతి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి తదితరులు సత్కరించడం జరిగింది.

# నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లా ఎస్పీ వెల్లడించారు. 2025 కొత్త సంవత్సరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం దుకాణాలు మరియు రెస్టారెంట్లు నిర్ణీత సమయంలో మూసివేయాలి. బైక్ రేసులు, రాష్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి అధిక శబ్దాలతో వాహనాలు నడపడం వలన ప్రజా జీవనానికి భంగం కలిగే అవకాశం ఉన్నందున వాటిని నిషేధింపబడినది, వీటిని అతిక్రమించిన యెడల పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజలందరూ తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో వేడుకలు చేసుకోవాలనీ, తల్లిదండ్రులు కూడా వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# జంగమ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మండలం జంగమ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి బండయ్య, కార్యదర్శి కొల్లి బసవరాజు, ఉపాధ్యక్షులు యం. రాచప్ప స్వామి సంఘం ప్రతినిధులతో కలిసి జంగమ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. స్థానిక పురాతన మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జంగమ సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు విరుపాక్షి స్వామి ఆలయంలో వెలసిన మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు ఆచరించారు. జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన క్యాలెండర్ ను అధ్యక్షులు గుడిబండయ్య సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంగమ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ యా వత్తు ప్రజానీకం కొత్త ఏడాదిలో ఆయురారోగ్యాలు కలిగి, సుఖశాంతులతో జీవనం గడపాలని మహా శివుని కోరినట్లు తెలిపారు. వచ్చే ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడిపంటలతో సుఖ జీవనాన్ని గడపాలని జంగమ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తాలూకా అధ్యక్షులు నింబగల్లు పుట్టప్ప స్వామి, ఉప కార్యదర్శి రుశేంద్ర, సంఘం ప్రతినిధులు చంద్రమోహన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తాహిర్ ఇంటికెళ్లిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలం కేంద్రం లోని టిడిపి నాయకులు తాహిర్ విజ్ఞప్తి మేరకు కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు వారి స్వగృహం వెళ్లి తాహిర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. పిలిచినా వెంటనే మా స్వగృహం వచ్చి మమల్ని పలకరించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

# కన్నుల పండుగగా కనకదాసు జయంతి వేడుకలు

## కురబలందరం ఐక్యతతో ముందుకెళదాం - రాష్ట్ర నేత బోరంపల్లి ఆంజనేయులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో ఆదివారం నాడు భక్త కనకదాసు జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు. ఉదయం మహిళల పూల కుంభాలతో భారీ ర్యాలీగా నిర్వహించిన కురుబలు గురవయులకు పాలు పోసే కార్యక్రమంలో పూల హారంగా కొనసాగించారు. ఈ సందర్భంగా కనకదాసు చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గ్రామ పురుగీతలకుం డా చిత్రపటాన్ని ఊరేగించారు. కులపెద్దల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురుబ సంఘం రాష్ట్రఅధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు యాటకల్లు చంద్రమోహన్, కళ్యాణదుర్గం నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు కామక్కపల్లి నాగరాజు, యువజన కార్యదర్శి జయచంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుబలాందరూ తమపిల్లల్ని ఉన్నత చదువులు చదివించుకోవాలని, కులబాంధవులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు తాలూకా, జిల్లా, రాష్ట్ర కమిటీలు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి, బ్రహంసముద్రం మండలల కురుబ సంఘం అధ్యక్షులు రమేష్, నాగరాజు గౌరీగార్మెంట్ అధినేత గోపాల్, గాయకుడు లక్ష్మణమూర్తి, ఈరలింగప్ప, శివన్న అనేక మంది కురుబలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు కేటాయించండి

మొదటి పేజీ తరువాయి

రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పేరూరు, నసనకోట ఎంజేపి బాల బాలికల పాఠశాలల పరిశీలనకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈసంద ర్భంగా గురుకుల పాఠశాలల్లో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. రామగిరి ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని..ఈ ప్రాంతంలో రైతులు, కూలీలు ఎక్కువగా ఉన్నారన్నారు. వీరి పిల్లల్ని దూర ప్రాంతాలకు వెళ్లి చదివించే పరిస్థితి ఉండదన్నారు. అందుకే ఎక్కువగా పేరూరు, నసన కోట ఎంజేపి గురుకుల పాఠశాలల మీద ఆధారపడ్డారన్నారు. ఈ నేపథ్యంలో తగినన్ని సీట్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి అదనపు సీట్లు, తరగతులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యం గా నసనకోట ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాల 10వ తరగతి వరకే ఉందన్నారు. 10 తర్వాత చాలా మంది బాలికల్ని దూర ప్రాంతాలకు పంపిం చలేక చదువు ఆపేస్తున్నారన్నారు. అందుకే ఇక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయంపై సంబంధిత మంత్రికి వినతిపత్రం ఇవ్వగా ఆ ఫైల్ అదనపు సమాచారం కోసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఉన్నట్టు తెలుపుతూ వారికి కావల సిన సమాచారాన్ని అందజేసి వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కళాశాల ను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మరోవైపు పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని వాటికోసం పూర్తి స్థాయిలో నిధులు వచ్చేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలకు ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ సానుకూలంగా స్పందించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వీటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# నేడు కూడేరు ఐకెపిలో కిషోర వికాసంపై శిక్షణ కార్యక్రమం

## ఐసిడిసి ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి




**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో కిశోర వికాసం పై నేడు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిసి ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీదేవి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్త, గ్రామ నోడల్ టీచర్ వెల్ఫేర్ సెక్రెటరీ, వీళ్లకు శిక్షణ ఇస్తాము అని తెలిపారు, పదవ తరగతి ఫెలై ఇంటిదగ్గర ఉన్న ఆడపిల్లలు 10వ తరగతి పాసై కాలేజ్ పోకుండా ఉండే డ్రాప్ అవుట్ పిల్లలు కు, బాల కార్మికులు, బాల్య వివాహాలు చేసుకున్న వారికి, 11 నుంచి 14 సంవత్సరాలు ఉన్న వారిని ఒక గ్రూప్ గా, 15 నుంచి 18 సంవత్సరాలు ఉన్న వారిని ఒక గ్రూప్ గా విభజించి, లింగ వివక్షత, విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, రుతుక్రమ పరిశుభ్రత, ఫోక్స్ ఆక్ట్, మానవ అక్రమ రవాణా, అంశాల మీద శిక్షణ ఇచ్చి, శిక్షణ తర్వాత శిక్షణ తీసుకున్న వాళ్లు ప్రతి గురువారం వీరికి నాలుగు నుంచి ఐదు గంటల వరకు, సచివాలయము కానీ అంగన్వాడీ సెంటర్లో గాని డ్రాపోట్ అయిన పిల్లలకు, శిక్షణ ఇచ్చిన అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.

# ఉరవకొండ అర్బన్ సీఐ మహానందిని కలిసిన తెదేపా నాయకులు

## అర్బన్ ఎస్సై జనార్ధన్ నాయుడుని సత్కరించిన తెదేపా శ్రేణులు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మహానందిని, అదేవిధంగా కొత్తగా బాధ్యతలు తీసుకున్న అర్బన్ ఎస్ఐ జనార్ధన్ నాయుడును తెదేపా నాయకులు నేరమెట్ల రంగారెడ్డి, భీమప్ప, జగన్నాథ్ వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం అర్బన్ సీఐ మహానందిని కలిసిన తెదేపా నాయకులు నేరమెట్ల వన్నా రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. సీఐ మహానందికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అర్బన్ ఎస్ఐ జనార్ధన్ నాయుడు ను కలిసి ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితులకు న్యాయం జరిగే విధంగా తమ వంతు విధులు నిర్వహించాలని కోరారు. ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తామని, అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదని, ప్రజలతోపాటు అన్ని పార్టీల నాయకులు తమకు సహకరించాలని సీఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు తెలిపారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెరమెట్ల తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

# దూదేకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ...

## ముఖ్య అతిథులుగా విచ్చేసిన చమన్ సాబ్ సతిమణి రమీజా, డాక్టర్ అక్బర్ సాబ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దూదేకుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఆదివారం అనంతపురం చమన్ సాబ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పి చైర్మన్ చమన్ సాబ్ సతీమణి రమీజా, ప్రముఖ కంటి వైద్య నిపుణులు అక్బర్ సాబ్ హాజరయ్యారు. నూర్ భాషా సంఘం బలోపేతంలో ప్రతి ఒక్కరూ క్రియాశీలక పాత్ర పోషించాలని, మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్య అతిథులు రమీజా పేర్కొన్నారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం అధ్యక్షులు కాసిం, ప్రధాన కార్యదర్శి మహబూబ్ సాహెబ్, కోశాధికారి కె. కాశీం, పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పిర, దస్తగిరి, నేతాజీ కాన్వెంట్ శర్మస్ వలి, వజ్రకరూరు దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ భాషా , యూత్ ప్రెసిడెంట్ కుళ్ళాయిబాబు సాధికార కమిటీ అధ్యక్షులు డి.అల్లిపీర, ఎం.రఫీ, డాక్టర్ బ్రహ్మం మహిళా అధ్యక్షులు వన్నూర్ బీ, బాబూసాబ్, కె.మసూద్, సైనిక సక్షేమ సంఘం అధ్యక్షులు కెప్టెన్ శేకన్న,పామిడి తాడిపత్రి గుత్తి పట్టణాల సంఘ సభ్యులు, దూదేకుల ఉద్యోగ సంఘాల నాయకులు, అధ్యక్షులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల అవగాహనకు ఉపయోగపడే క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల అవగాహనకు ఉపయోగపడే నూతన క్యాలెండర్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన, సైబర్ స్మార్ట్ సిటిజన్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్, ఏపికె ఫైల్, డిజిటల్ అరెస్ట్ , తదితర సైబర్ మోసాల గురించి అవగాహన చేస్తూ నూతన క్యాలెండర్ లో రూపొందించారు. ప్రజలకు ఈ క్యాలండర్ లోని అంశాలు బాగా ఉపయోగపడుతాయని ఎస్పీ పేర్కొన్నారు.

## వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం..

### సాగులో యాంత్రీకరణ ఇందులో భాగమే

### అందుకే ప్రభుత్వం ఆ దిశగా రైతులను ప్రోత్సహిస్తోంది..

### పంట కోత యంత్రాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వ్యవసాయంలో సాంకేతికత చాలా అవసరం అని.. సాగులో యాంత్రీకరణ కూడా ఇందులో భాగమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రైతులకు సబ్సిడీపై పంట కోత యంత్రాలను ఆమె పంపిణీ చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కనగానపల్లి మండలం తూముచర్ల గ్రామానికి చెందిన కురుబ మల్లే వసికేరప్ప, చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన అశ్వర్థ రెడ్డి, ప్యాదిండి గ్రామానికి చెందిన చంద్రాచర్ల నరసింహులుకి సబ్సిడీపై యంత్రాలను ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఒక్కో యంత్రం విలువ 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2లక్షల రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుంది. యంత్రాలు అందుకున్న రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఇలాంటి యంత్రాలు వస్తాయని ఆశించామని.. కానీ ఎక్కడా ఆ ఊసే లేదన్నారు. ఈ రోజు ఎమ్మెల్యే సునీత సహకారంతో యంత్రాలు అందాయని రైతులన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులకు పెట్టుబడుల భారం పెరిగిపోయి వ్యవసాయం భారమైందన్నారు. ఇందులో ముఖ్యంగా కూలీల ఖర్చు ఎక్కువగా ఉందని.. పైగా కూలీల కొరత కూడా ఉందన్నారు. దీనిని అధిగమించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడుతాయన్నారు. వ్యవసాయాన్ని సులభతరం చేసే విధంగా సాంకేతికత తీసుకురావాలని మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారని.. అందులో భాగంగానే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరికొంత మంది రైతులకు ఇలాంటి యంత్రాలు ఇతర అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## అపుస్మా రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ గా కుసుమ పుల్లారెడ్డి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గుంటూరులో జరిగిన అపుస్మా రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో అనంతపురం జిల్లాకు చెందిన మాజీ జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డిని రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ గా, కళ్యాణదుర్గానికి చెందిన శ్రీ బాబును రాష్ట్ర వైస్ ప్రేసిడెంట్ గా, గుంతకల్ కు చెందిన కె.నాగార్జునను లీగల్ అడ్వైజర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో కీలక పదవులు అనంతపురం జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని అపుస్మా అనంతపురం జిల్లా కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది.

### మాజీమంత్రి పేర్ని నానికి

# జేసీ సవాల్..

▸▸ మొదటి పేజీ తరువాయి

నేడు మాట్లాడుతున్న మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల కాలంలో కనీసం రోడ్డుపై కూడా వెళ్లేందుకు అవకాశం ఇవ్వని గత ప్రభుత్వం ఐదు నెలల్లోనే రోడ్డుపైకి ఎక్కి ధర్నాలు చేస్తున్నారంటే చంద్రబాబు నాయుడు చేసిన మంచి అని అది గుర్తుంచుకోవాలి అని తెలిపారు. షేర్ మార్కెట్లో షేర్స్ పెంచినట్లు ఇష్టమొచ్చినట్లు ధరలను పెంచిన నీచమైన చరిత్ర గత ప్రభుత్వం లోని ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గుర్తుంచుకోవాలన్నారు. ఐదేళ్ల కాలంలో 12 సార్లు విద్యుత్ చార్జీలను పెంచింది జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. నేడు వైయస్సార్సీపి శ్రేణులు పెంచిన విద్యుత్ చార్జీలపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలిపారు. గతంలో తన కుటుంబం పై అనేక కేసులను పెట్టి వేధించారన్నారు. ఐదేళ్ల కాలంలో తాము పడిన ప్రతి కష్టం తనకు తన కుటుంబానికి మాత్రమే తెలుసు అన్నారు. తన కుటుంబంలోని తన భార్య కుమారుడు కోడలు మనవళ్లు మనవరాలు కూడా ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. వారు తాను జైలులో ఉండగా ప్రతిరోజు కన్నీటి పర్యంతమయ్యారన్నారు. పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై మాట్లాడి ఎద్దేవా చేసిన మంత్రి నేడు అతని భార్యపై కేసు పెడితే కన్నీళ్ళతో నంగనాచి లాగా వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. బియ్యం దొరికిన గోడౌన్ ఎవరిదనీ ప్రశ్నించారు. దాని యజమాని జయసుధ కాదా అంటూ నివేదికలతో సహా వాటి దస్తావేజులను మీడియా సమావేశంలో చూపించారు. దమ్ము ఉంటే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ గురించి



మాట్లాడాలని సవాలు విసిరా రు. గతంలో ప్రస్తుత ముఖ్య మంత్రిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని నేడు ఆయన మంచితనం గుర్తుకు వచ్చిందా అంటూ ప్రశ్నించారు. కనీసం మాట్లాడ లేని కొల్లు రవీంద్ర పై మర్డర్ కేసు పెట్టి ఇరికించాన్నారు. అచ్చం నాయుడుపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. కేవలం వ్యక్తిగత కక్షతో వారిపై అక్కసు తీసుకునేందుకు వారిని జైలుకు పంపించిన ఘనత గత ప్రభుత్వాన్ని అని మండిపడ్డారు. పేదల బియ్యాన్ని అమ్ముకునేందుకు సిగ్గు లేదా అంటూ తీవ్రంగా మండిపడ్డారు. దొంగతనానికి పాల్పడకపోతే నీ నిజాయితీని నిరూపించుకో అంటూ సవాలు విసిరారు. గతంలో తాను ఎలాంటి తప్పు చేయకపోయినా సిస్టంపై ఉన్న గౌరవంతో అప్పటి ఎస్పీకి తానే ఫోన్ చేసి మరో కొద్ది గంటల్లో అనంతకు వస్తానని స్పష్టం చేశానన్నారు. తాను తప్పు చేయలేదు కాబట్టి ధైర్యంగా తన నిజాయితీని నిరూపించుకున్నానని తెలిపారు. మహిళల గురించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. తమను తమ కార్యకర్తలను చంద్రబాబు కట్టడి చేశారని లేకుంటే పరిస్థితి వేరేగా ఉండేదని హెచ్చరించారు. చంద్రబాబు మంచి తలమే మిమ్మల్ని రక్షిస్తోందని ఆయన మా చేతులను కట్టేశారని స్పష్టం చేశారు. పేర్ని నానికి దమ్ముంటే తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాలు విసిరారు.




### 100 రోజుల ప్రణాళిక పై నిర్లక్ష్యం

### సమీపిస్తున్న 10 పరీక్షల సమయం.. ఫలితాల శాతం పై నీలి నీడలు

### జిల్లా కలెక్టర్, డీఈవో ఆదేశాలు ఖాతర్ చేయని ఎంఈఓ లు, హెచ్ఎం లు

### ప్రిన్సిపల్ సెక్రెటరీ కోనా శశిధర్ ఆదేశాలు అంతేనా..?

### ప్రత్యేక సమావేశం నిర్వహించి కర్తవ్య ఉద్బోధ చేయాల్సిందే...

# పంతుళ్ల పంగనామాలు..!

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత శాతంతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్న సంకల్పంతో గతానికి భిన్నంగా రాష్ట్ర విద్యాశాఖ వందరోజుల యాక్షన్ ప్లాన్ పేరిట ఎస్ ఎస్ సి సక్సెస్ 2024-25 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సంకల్పం ఘనమే అయినా.. ఆచరణే ఆందోళన కలిగిస్తోంది. ఔను.. 100 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని ఆదేశించింది. అయితే ఏముంది గర్వకారణం సమస్తం నిర్లక్ష్య పీడనం అన్నచందంగా తయారైంది.

#### ఆ రెండు గంటలు పంతుళ్ల పంగనామాలు..

ప్రతిరోజు రెండు గంటల పాటు తరగతులకు పంతులు పంగనామాలు పెడుతున్నారు. ఉదయం ఒక గంట సాయంత్రం మరో గంట ఎంచక్కా ఎగ్గొడ్డుతూ ముందుగానే వెళ్ళిపోతున్నారు. మిగిలిన సమయంలో కూడా ఆదరాబాదరాగా తరగతులు చెప్పేస్తూ సిలబస్ ని మూట కట్టిస్తున్నారు.

#### పర్యవేక్షణ లోపమే నిర్లక్ష్యానికి కారణం..

#### కలెక్టర్, డీఈవో ఆదేశాలను పట్టించుకోని ఎంఈఓలు హెచ్ఎం లు..

పదవ తరగతి విద్యార్థుల విషయంలో రూపొందించిన వందరోజుల యాక్షన్ ప్లాన్ నిర్లక్ష్యానికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపమే అని స్పష్టమవుతోంది. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ఆదేశాలను డిప్యూటీ డిఇఓలు, ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పెడచెవిన పెడుతున్నారు. ఎక్కడ యాక్షన్ ప్లాన్ నిర్వహణను పర్యవేక్షించిన దాఖలాలు లేవు.

#### ప్రిన్సిపల్ సెక్రెటరీ కోనా శశిధర్ ఆదేశాలు అంతేనా..?

అనంతపురం జిల్లా కలెక్టర్ గా గతంలో పనిచేసిన కోన శశిధర్ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఇదే మాసంలో జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన పదవ తరగతి ఫలితాల్లో అనంతపురం అగ్రస్థానంలో ఉండాలని ఆదేశించారు. పదవ తరగతి ఫలితాలు తర్వాత తాను మరోసారి జిల్లా పర్యటనకు వస్తానని కూడా విద్యాశాఖ అధికారులకు చెప్పారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ అనంతపురం పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించినా.. కిందిస్థాయి అధికార సిబ్బంది నిర్లక్ష్యం పదవ తరగతి ఫలితాలపై నీలి నీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి.

#### ప్రత్యేక సమావేశం నిర్వహించి కర్తవ్య ఉద్బోధ చేయాల్సిందే..

అందరు ఉపాధ్యాయులు కాకపోయినా అనేకమంది ఆ మాటకొస్తే అత్యధిక మంది ఉపాధ్యాయులు సక్సెస్ 2024-25 కార్యాచరణ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నది నిష్ఠూర సత్యం. సమయం ఇంకా మించిపోలేనందున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు డీఈవో ప్రసాద్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించి కర్తవ్య ఉద్బోధ చేయాల్సిన సమయం ఆసన్నమైందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఏదేమైనప్పటికీ ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేలుకొని పదవ తరగతి ఫలితాల్లో అనంతను అగ్రగామిగా నిలిపే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.

## హనుమంతనపల్లిలో తాగునీటి కష్టాలు

**రొళ్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల హనుమంతనపల్లి లో రెండు రోజుల నుండి త్రాగునీరు లేక చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని మాకు తాగినటి సమస్యను పరిష్కరించండి అని సంబంధిత అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు ఈ విషయాన్ని ఇంతకు ముందే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా ఎలాంటి స్పందన లేదు ఇప్పటికైనా స్పందించి మా సమస్యను పరిష్కరించండని తెలియజేశారు.



## జన విజ్ఞాన వేదిక డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వాలు విద్యార్థులకు శాస్త్రీయతతో కూడిన విద్యను అందించాలని అప్పుడే మూడు నమ్మకాలకు తావులేని సమాజాన్ని నిర్మించవచ్చని మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్ పేర్కొన్నారు. స్థానిక సంగమేష్ నగర్ లోని జెవివి కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయతో కూడిన విద్య చాలా అవసరమని దాన్ని అందించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వాలదేనిని ఆయన అన్నారు. సమావేశం అనంతరం జెవివి డైరీ,క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, లక్ష్మీనారాయణ, నాయకులు జిలాన్ బాషా, గాంగేనాయక్ వీరరాజు, చిత్తప్ప, రామిరెడ్డి, తిరుపాలు, సురేష్, ముత్యాలు, లక్ష్మీనారాయణ, ప్రసాద్ రామకృష్ణ పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**– భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసరెడ్డి**



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని ఎల్లనూరు, పుట్లూరు, బుక్కరాయసముద్రం మండలాలలో నెల కొన్న వాతావరణ పరిస్థితులలో అకాల వర్షాలతో రబీ సీజన్లో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని శనగ పంట వేల హెక్టార్లలో రైతులు పులుసు పోయి నష్టపోయారని తెలిపారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్పందించి వ్యవసాయ,రెవెన్యూ అధికారులు పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన పంటలకు ఇన్పుట్ సబ్సిడి,పంటల బీమాను వర్తింప చేసి నష్టపోయిన రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు మురలి,సూర్యనారాయణ రెడ్డి,రామకృష్ణ, మధుసూదన్ రెడ్డి ములి, హరినాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి ఉత్సవాలు



పరిగి మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం బీచిగానీపల్లి పంచాయతీ గొల్లపల్లి గ్రామంలో ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శ్రీభక్త కనకదాసు జయంతి జోలి శాఖ మంత్రి సవిత పాల్గొని కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ కు శిగుపల్లి నాగప్ప పుష్పగుచ్ఛం శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబ కులస్తులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రావిళ్ళ లక్ష్మి పుట్టినరోజు వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రావిళ్ళలక్ష్మి నాగరాజు పుట్టినరోజు వేడుకలు వారి నివాసంలో ఆదివారం టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య కోలాహలంగా కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు శివకుమార్, టిఎన్టియుసి అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, టిడిపి నాయకులు కిష్టప్ప, పూల బొకే అందించి దృశ్యాలువాతో రావిళ్ళ లక్ష్మీ నాగరాజును ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రావిళ్ళ లక్ష్మి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పట్టణంలోని పలువురు ప్రముఖులు, టిడిపి నాయకులు , అభిమానులు,కు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కాంప్లెక్స్ గదులు బహిరంగ వేలం వాయిదా

**– మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని హాస్పిటల్ వీధి నందు గల గాంధీ పార్క్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి 11 షాపు రూములకు ఈనెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణమునందు బహిరంగ వేళమును జనవరి 17వ తేదీకి కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. కావున వేలం పాట దారులు, ప్రజలు గమనించాలని తెలిపారు.

## రోడ్డంతా బురద మయం..
# అడుగు వేయాలంటేనే బెంబేలు

**– మా కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించండి..దళిత గిరిజన వాసులు**



**తనకల్లు, మేజర్ న్యూస్:** రోడ్డుపై నీరు ఉంటే ఆ రోడ్డుపై నడవడానికి కూడా ఎవరూ ఇష్టపడరు.. కానీ రోడ్డంతా నీటితో నిండి బురదమయంగా మారింది. ఆ కాలనీ కి వెళ్లాలంటే బెంబేలెత్తాల్సిందే.. ప్రస్తుతం ఆ గిరిజన కాలనీ వాసులు రాకపోకలు సాగించాలంటే తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎక్కడో కాదండోయ్.. మండల కేంద్రానికి సమీపాన ఉన్న పరాకువాండ్లపల్లి సమీపంలో ఉన్న దళిత, గిరిజనుల కాలనీ రోడ్డు దుస్థితి. కాలనీకి రోడ్డు సౌకర్యంతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అక్కడి వాసులు అధికారులకు వినిపించుకోవడం పరిపాటిగా మారిన వారి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. కాలనీకి సమీపంలోనే రైస్ గోడౌన్ ఉండడంతో అక్కడకు వచ్చే భారీ వాహనాలు ఆ మట్టి రోడ్డును గుంతలమయం చేసి అందులో నీరు నిల్వ ఉండి అనారోగ్యం బారిన పడుతున్నా మని వెంటనే ఈ రహదారిపై సిమెంట్ రోడ్డు నిర్మించాలన్నారు. చీకటి పడితే కాలనీ అంతా మబ్బుగా మారిపోతుందని, వీది దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇక్కడ 30 కుటుంబాలు నివాసం ఉన్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి సిమెంట్ రోడ్డు మంజూరు చేయాలని, అలాగే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## న్యాయవాది మరణానికి కారణమైన పోలీసులను సస్పెండ్ చేయాలి

**– సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి – ఐఏఎల్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి డిమాండ్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సివిల్ తగాదాలో న్యాయవాది శేషాద్రిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి అయన గుండె పోటుతో మరణించడానికి కారణమైన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి సిటింగ్ జడ్జి తో న్యాయ విచారణ జరిపించాలని ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్( ఐఏఎల్ ) జాతీయ కార్యవర్గ సభ్యులు జె. రాజారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సివిల్ తగాదాలో మాట్లాడాలని పోలీస్ స్టేషన్ కు పిలిపించిన పోలీసులు దురుసుగా ప్రవర్తించడం వల్లనే న్యాయవాది శేషాద్రి హఠాత్మరణం పొందారని, న్యాయవాది వెంట వెళ్లిన జూనియర్ న్యాయవాదులను పోలీస్ స్టేషన్ లోకి అనుమతించకుండా అత్యంత క్రూరంగా పోలీసులు వ్యవహరించడం శోచనీయమన్నారు. "ఇచ్చట సివిల్ తగాదాలు పరిష్కరించబడవు" అనే వాక్యాలు పోలీస్ స్టేషన్ లో గోడ రాతలుగా మిగిలి పోయాయాని, కొద్దిమంది పోలీస్ అధికారులు వ్యవహార శైలి ప్రజలకు, పోలీస్ స్టేషన్లకు న్యాయం కోసం వెళ్లే బాధితులకు తీవ్ర భయాందోళనలు కలిగించే విధంగా ఉందన్నారు. సివిల్ కేసుల్లో స్టేషన్ కు పిలిపించి చట్ట విరుద్ధమైన పంచాయితీలు నిర్వహించడం, వినకపోతే బాధితులపైనే అక్రమ కేసులు బనాయించడం పరిపాటి గా మారిందన్నారు. ఇటువంటి వ్యవహారాలు కొనసాగిస్తున్న రాజకీయాలు అండతో స్టేషన్ కు వచ్చిన పోలీస్ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలు కూడా బేఖాతరు చేసే పరిస్థితి కొనసాగడం శోచనీయమన్నారు. న్యాయవాది మృతికి బాధ్యత వహిస్తూ ప్రభుత్వం వెంటనే వారి కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు ఎక్స్ గ్రెషియా చెల్లించాలని, భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని రాజారెడ్డి డిమాండ్ చేశారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ ఎంపిక

**ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు**

**శుభాకాంక్షలు తెలిపిన ఆలయ ఈవో వెంకటేశులు**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం కమిటీకి అడ్ హక్ కమిటీ చైర్మన్ గా చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ ను ఎంపిక చేసినట్లు ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని అర్చకులు కొనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ దంపతులకు ఆలయ ఈవో ఆధ్వర్యంలో స్వాగతం పలికి, వారి పేరిటన ప్రత్యేక అర్చనలు పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి వ్యక్తి దైవభక్తి కలిగి ఉండాలని, దైవత్వంతోనే కుటుంబంలో సుఖశాంతులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి గోరంట్ల మండల అధ్యక్షునిగా బోయ లక్ష్మీనారాయణ ఎన్నిక



గోరంట్ల, మేజర్ న్యూస్ : బిజెపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా గోరంట్ల మండల అధ్యక్షునిగా బోయ లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది. ఈ సందర్భంగా బోయ లక్ష్మినారాయణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు బిజెపి కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ అవకాశం కల్పించిన బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ కు ప్రత్యేకమైన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తూ అలాగే రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరికి, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలు అన్నారు. నా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించి సహకరించిన పూర్వ అధ్యక్షులు మిత్రులు ఈశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాస్, ముంతాజ్ బేగం, రామంజినమ్మ, లక్ష్మి దేవమ్మ, నాగరాజ్ యాదవ్, లక్ష్మి రెడ్డీ, గంగాధర్, వెంకటాచలం, బజంత్రి శంకర, రామంజీ, చంద్ర రెడ్డి, గాండ్ల జగన్, గుంటిపల్లి చంద్రశేఖర్, వానవోలు బాలు, కంచర్ల హరీష్, నర్సింహులు విజయ్ కుమార్ రెడ్డి, కళ్యాణ్, పులేరు సూరిలకు అలాగే మహిళా మూర్తులకు ఎన్నికల అధికారి బిజెపి ఎంపీటీసీ కె.ఎన్ చంద్రశ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# దుర్గం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల పరిధిలోని సిద్ధరాచర్ల గ్రామ పంచాయితీ లోని దుర్గం గ్రామ కమ్యూనిటీ హాలులో శాంతిరామ్ హాస్పిటల్ నంద్యాల వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎర్పాటు చేసినట్లు సర్పంచ్ సాకే రామాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటివైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు, కంటి అద్దాలు సరఫరా చేసినట్లు తెలియజేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి నంద్యాలలోని శాంతిరామ్ హాస్పిటల్‌లో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిప్పేస్వామి, గ్రామస్తులు ఉజ్జినప్ప,పరంధాముడు, పార్వతి, పుల్లన్న, సోమశేఖర్ ,వీర నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం నుంచి శబరిమలకు సైకిల్ యాత్ర



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం నుండి శబరిమలకు అయ్యప్ప మాలదారులు సైకిల్ యాత్ర చేపట్టారు. ఆదివారం ధర్మవరం చెరువు కట్ట వద్దగల అయ్యప్పస్వామి భజనమందిరం నుంచి 18 మంది మాలదారులు సైకిల్యాత్ర ద్వారాబయలు దేరివెళ్లారు. సైకిళ్లకు గురుస్వామి విజయ్కుమార్ పూజలు చేశారు. వారం రోజుల్లో అయ్యప్ప సన్నిదానికి చేరుకుంటామని అయ్యప్పమాలదారులు తెలిపారు. ప్రతి ఏడాది సైకిల్ యాత్ర చేస్తున్నామని మాలదారులు పేర్కొన్నారు. సైకిల్ యాత్రలో పాల్గొన్న మాలదారులు లోకేశ్,ఓబుళేశు, రాజా, మనికంఠ, ఓంకుమార్, జగదీశ్, తేజ, సుంకరచిన్న, మహేన్రెడ్డి, కుమార్,బాలు, నాగేంద్ర,కల్యాణ్,వంశీ, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఘనంగా భారత విద్యార్థి పెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం



ధర్మవరం మేజర్ న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణం లోని ఇందర మ్మకాలనీలోని బాలురవసతి గృహం వద్ద ఘనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన మాజీ ఎస్ఎఫ్ఎ నాయకుడు ఎస్ హెచ్ భాష జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1970లో కేరళరాష్ట్రంలోని తిరువనంతపురంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం నినాదంతో అధ్యయనం పోరాటమంటూ విద్యార్థుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అనేక ఉద్యమాలు చేపడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థిసంఘంగా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఎస్ఎఫ్ఎఐ జిల్లా ఉపాధ్యక్షులు కనుమ దామోదర్ పాల్గొన్నారు.

# కరాటేలో బెల్టింగ్ టెస్టు



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని కొత్తపేట మున్సిపల్బాలికల ఉన్నతపాఠశాలలో మల్టీస్టార్ బుడోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం బెల్టింగ్ టెస్టును నిర్వహించారు. ఈ టెస్టులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ముఖ్యఅతిదులుగా విచ్చేసిన మాంగళ్య శిల్క్ యజమాని జింకాపురుషోత్త ,సీనియర్ బ్లాక్బెల్టర్స్ హస్వీక, అబూబకర్ చేతులమీదుగా ఎల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జింకాపురుషోత్తం మాట్లాడుతూ...చదువుతోపాటు కరాటేలో కూడా రాణించాలన్నారు. కరాటే ఆత్మరక్షణగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# కులాన్ని దూషిస్తే కఠిన చర్యలు



అగళి మేజర్ న్యూస్: దళితులను అవమానిస్తే కులం పేరుతో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరేష్ పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని ఇరిగేపల్లి గ్రామంలో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కంప్యూటర్ యుగంలోనూ మాల,మాదిగ, దళితులకు ఆలయాల్లో ప్రవేశాలు ఇవ్వకపోవడం, హెూ టళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, మంగలి షాపులో క్షవరం, కటింగ్ చేయకపోవడం దారుణం అన్నారు. మనుషులంతా ఒక్కటేనని, కులం పేరుతో దూషించడం చట్టపరంగా నేరమని తెలిపారు. ముఖ్యంగా మానవ హక్కుల పై గ్రామాల ప్రజలు తెలుసుకోవాలని దళితులను అవమానిం చిన వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్ఐ వీరేష్ తెలిపారు.

# దివ్యాంగుల ఉద్యోగుల మీడియా కోఆర్డినేటర్ గా పవన్ ఎన్నిక



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దివ్యాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలరాజు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా నాగరత్నాలు, ఉపాధ్యక్షులుగా నారాయణ స్వామి, మీడియా కోఆర్డినేటర్ గా పవన్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్నుకోబడిన అధ్యక్షులు , ఉపాధ్యక్షులు, మీడియా కోఆర్డినేటర్లకు సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలి..

**- రాష్ట్ర సెక్రటరీ కృష్ణమోహన్ - నసనకోట, పేరూరు గురుకుల పాఠశాలల తనిఖీ..**
**- పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్‌కు అభినందన...**





**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని బీసీ గురుకులాల రాష్ట్ర సెక్రెటరీ కృష్ణమోహన్ తెలిపారు. ఆదివారం మండలం లోని నసన కోట పేరూరు గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రెటరీ కృష్ణమోహన్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. విద్యార్థులు స్వయంగా వేసిన చిత్రాలను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు పాఠశాల రికార్డులను పరిశీలించారు పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ అమీనా బేగం ,ఉపాధ్యాయులను, అభినందించారు. ఇలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన సూచించారు. అలాగే పేరూరు గురుకుల పాఠశాలలోని విద్యార్థులు చేసిన క్రాఫ్ట్ వస్తువులను రాష్ట్ర సెక్రెటరీ కృష్ణమోహన్ కు బహుమతిగా అందజేశారు. విద్యార్థులలో ఇలాంటి కలను ప్రోత్సహించినందుకు ప్రిన్సిపాల్ సత్యనారాయణ ను, ఉపాధ్యాయుల ను విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర సెక్రటరీ కృష్ణమోహన్ మాట్లాడుతూ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని పిల్లల్లో అది మంచి క్రమశిక్షణను పెంచుతుందని సందర్భంగా తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ జీవో రాజేంద్రరెడ్డి, నసనకోట, పేరూరు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కదిరి ఎమ్మెల్యే కందికుంట సన్మాన కార్యక్రమంను విజయవంతం చేయండి

**- ధర్మవరం పట్టణ చేనేత కులాల ఐక్యవేదిక నిర్వాహకురాలు సంకారపు జయశ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత కుల బాంధవుడు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సన్మాన కార్యక్రమం జనవరి 4వ తేదీ శనివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు నిర్వహిస్తున్నట్లు ధర్మవరం పట్టణ చేనేత కులాల ఐక్యవేదిక నిర్వాహకురాలు సంకారపు జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వాటికి సంబంధించిన కరపత్రాలను పట్టణంలోని తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో సభ్యులతో కలిసి విడుదల చేశారు. అనంతరం జయశ్రీ మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమం పట్టణంలోని శివానగర్ శివాలయము ప్రాంగణమునందు ఖాళీ ప్రదేశం నందు జరుగునని తెలిపారు. చేనేత కుల బాంధవుడు బిసి వర్గానికి చెందినటువంటి కందికుంట వెంకటప్ర సాదను సన్మానించడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. ఏపీలో ఉన్నటువంటి 18 చేనేత కులాల వారికి ఒక పండుగ దినము అని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం ప్రథమ పౌరురాలు అయినటువంటి మున్సిపల్ చైర్పర్సన్ కాచర్లలక్ష్మి, ఆల్ ఇండియా రివర్స్ ఫెడరేషన్ చైర్మన్ బండారు ఆనందప్రసాద్ ను రాజకీయాలకు అతీతంగా ఘనం౼ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మన చేనేత కులాలను గౌరవించుకున్న వాళ్ళము అవుతామని తెలిపారు. ధర్మవరం పట్టణంలో దాదాపు 80 వేలకు పైగా ఉన్నటువంటి చేనేత కులాల వారు ప్రతి ఒక్కరు ఈ సన్మాన కార్యక్రమంలో హాజరై కుటుంబ సమేతంగా రావాలని తెలిపారు. అదేవిధంగా తోగటవీర క్షత్రియ, పద్మశాలి, పట్టు శాలి, దేవాంగం, స్వకుల సాలె, కుర్ని, కత్రి చేనేత కుల బాంధవులు కూడా వేలాదిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సభలో చేనేతల సమస్యలు గూర్చి చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్రాజు రవి, గుద్దిటి రాము, బీరేగోపాల్, కొండా పుల్లయ్య, టీచర్ ప్రకాష్, పరిసే సుధాకర్, చింతా నాగరాజు, దాసరి రంగయ్య, హేమంత్, పామిశెట్టి శివశంకర్, బీరే కేశవ నీలూరి శ్రీనివాసులు, గడ్డం శ్రీనివాసులు, గడ్డం పార్థ, కోనేటి వెంకటేష్, పొట్టి ప్రసాద్, ఉక్కిసల గోవిందు, ఉక్కిసెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం..

లేపాక్షి, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ బాలుర బీసీ వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ 1970 రాజధాని త్రివేంద్రంలో అధ్యయనం పోరాటం నినాదంతో డిసెంబర్ 28, 29, 30, 31వ తేదీలలో మంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశలతో అందరికీ ఉచితమైన విద్యని ప్రభుత్వాల అందించాలని చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఉద్యోగం కల్పించాలని డిమాండ్లతో ఏర్పడింది. ఆనాటి నుంచి నేటి వరకు అనేక నిర్బంధాల కేసులు ఎదుర్కొని విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఎన్నో పోరాటాలు నిర్వహించి, ఈ రోజుల్లో కూడా ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వంనకు వ్యతిరేకంగా విద్యాప్రవేటీ కరణ కార్పొరేటీకరణ వ్యతిరేకంగా వివిద పోరాటాలు నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాబావాలి, మండల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# కొత్త సంవత్సరాన్ని మద్యం, మారకద్రవ్యాలతో ప్రారంభించవద్దు

ధర్మవరం మేజర్ న్యూస్:కొత్త సంవత్సరాన్ని మద్యం, మారకద్రవ్యాలతో కాకుండా కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ సాకే భాస్కర్, జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆదిశేష తెలిపారు. ఈ మేరకు సూర్యపాఠశాల ఆవరణంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండ ర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొత్తసం వత్సరంలో సరదాగా ప్రారంభించిన దురఅలవాట్లను ప్రభావం చాలా కాలం ఉంటుందన్నారు. కాబట్టి వాటికి దూరంగా ఉండాలన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్లో సీఎం చంద్రబాబు పాఠశాలలు, కళాశాలలో గంజాయి, మాదకద్రవ్యాలు అమ్ముతున్నారని మీరువాటి జోలికి వెళ్లరాదని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అద్యక్షుడు మహేంద్రరెడ్డి, జిల్లా కార్యదర్శి హరి, చిన్నపిల్లల వైద్యులు విక్రాంత్, సుదాకర్, జేవీవీనాయకులు బాలగంగాధర్నాయక్, రామకృష్ణ లక్ష్మీనారాయణ, బాబు, లక్ష్మీనారాయణరెడ్డి, నరేంద్రబాబు, సురేశ్,మనోహర్ పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు 16 సంవత్సరాల కిందట 2005-08 బీ ఏ డిగ్రీ చదివిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం శ్రీ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన అధ్యాపకులను ఆహ్వానించి సన్మానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. మధురమైన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప అధ్యాపకులు ప్రతాప్, రామన్న, నరసింహులు, జగన్నాథ్, అధ్యాపకేతర సిబ్బంది నాగరాజు, శంకర, నబిరసూల్, రామకృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## మారెమ్మ గుడికి రూ.70 వేలు విరాళం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని చెంచు గారి పల్లి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ తల్లి గుడికి రంగులు వేయడానికి తన వంతు ఉడతా భక్తిగా రూ.70 వేలు విరాళం అందజేసినట్లు పెద్దన్నవారిపల్లె కు చెందిన సత్యసాయి జిల్లా పట్ల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, బిజెపి నాయకులు కత్యం వెంకటకృష్ణ తెలియ జేశారు. చెంచు గారి పల్లి, చుట్టుపక్కల ప్రాంతాల వారి కులదైవమైన మారెమ్మ దేవాలయం నిర్మాణానికి కమిటీ సభ్యుల కోరిక మేరకు ఈ విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం..

మడకశిర మేజర్ న్యూస్:పుట్టపర్తి లో జరిగిన జిల్లా వార్షిక సమావేశంలో జిల్లా ఉత్తమ




ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి ఎం,సరస్వతమ్మ కు ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లు రఘునాథ్ రెడ్డి సన్మానించారు అనంతరం అనేక ఉపాధ్యాయ సమస్యలైన పిఆర్సి బదిలీలు మరియు పదోన్నతుల విషయాల గురించి చర్చించారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కోనంకిచంద్ర,గోపాల్ నాయక రామ్మోహన్,టి,ఆదినారాయణ, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, అనాథలకు దుప్పట్లు పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం చింతమాను పల్లి గ్రామం నందు వృద్ధ, అనాథ,ఆశ్రమంనందు ఆశ్రమం వార్షికోత్స వంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ చెరుకూరి గంగులయ్య పాల్గొని వృద్ధు ల కు, చిన్న పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశా రు. చెరుకూరిగంగులయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను, బంధువులను సాక లేని ఈ కాలంలో మంజులమ్మ చిన్న వయసులోనే మానవతా దృక్ప థంతో ఈ ఆశ్రమం ను స్థాపించి ఇంత మందికి ఆశ్రయం కల్పించి పిల్లలకు చదువు చెపుతూ 5 సంవత్సర ముల నుండి సంరక్షణ చేస్తున్నదని, మంజు లమ్మ మానవ తామూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంపంగి గోవర్ధన్, హెచ్ఆర్సిసిఐ జిల్లా సెక్రటరీ కోటకొండ కృష్ణ ప్ప, కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బసెట్టి రవీంద్ర పాల్గొన్నారు.

## ఏకోపాధ్యాయ పాఠశాల ఆచార్య మాతాజీల మాస వర్గ కార్యక్రమం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో మాసవర్గ లో హిందూ ధర్మ గొప్పతనము పిల్లల వద్దకే బడి అనే నినాదంతో పిల్లలకు సంస్కారం చదువు నేర్పించాలని సంస్థ యొక్క ఉద్దేశం హిందూ మతం సంప్రదాయాలను ఏ విధంగా పిల్లలకు తెలియచేయాలి మన హిందూ దేవాలయాలను అభివృద్ధి దిశగా మలుచుకోవాలని ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకల్ అభియాన్ సంస్థ శ్రీ సత్యసాయి అంచల్ అభియాన్ ప్రసాద్ అంచల్ సాదక్ సబ్బారాయప్ప, హిందూపూర్ సంచ్ ప్రముక్ వేణుగోపాల్, మండల సమితి ఎన్ శివప్ప, జి వెంకటస్వామి, గుడి పూజారి ప్రసాద్ స్వామీ, నరసింహమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయవాడలో జనవరి 5న హైందవ శంఖారావం

### – సభకు తరలిరండి : బిజెపి మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** హైందవ సంస్కృతి సాంప్రదాయాలకు, నాగరికతకు, హిందువుల మత విశ్వాసాలకు, ఆధ్యాత్మిక, పవిత్రమైన ప్రదేశాలుగా తరతరాలుగా సజీవ సాక్ష్యం లా నిలుస్తున్న హిందూ దేవాలయాల పరిరక్షణ, స్వయం ప్రతిపత్తి, భక్తిశ్రద్ధలతో భక్తులు సమర్పించే ముడుపులు, కానుకలు దుర్వినియోగం కాకుండా రక్షించుకొనడానికి జనవరి 5న విజయవాడ లో నిర్వహిస్తున్న హైందవ శంఖారావ బహిరంగ సభకు హిందూ సోదర సోదరీమ ణులు, తరలివచ్చి హిందువుల ఐక్యత చాటుకుందామని బిజెపి మం డల అధ్యక్షుడు సోమల ప్రకాష్ కోరారు. జనవరి 5న విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావ సభను విజయవంతం చేయడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్, బీజేపీనాయకులు ప్రత్యేక సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ విశ్వాస దాతలు, భక్తులు దేవాలయాల అభివృద్ధి, సంక్షేమం, ధార్మిక కార్యకలాపాల కోసం అందిస్తున్న విరాళాలు, ముడుపులను ప్రభుత్వాలు దారి మళ్లిస్తున్నా యని, హైందవ సంస్కృతి సాంప్రదాయాలు, దేవాలయాల అభివృద్ధి పునరుద్ధరణ, బలోపేతానికి వినియోగించాల్సిన నిధులను, లౌకిక రాజ్యాంగం పేరిట ప్రభుత్వాలు ఇతరులకు ధారపోస్తున్నాయని, దేవాలయాలు, దేవతా విగ్రహాలపై దాడులు జరుగుతున్న నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు, దేవాలయాల పవిత్రత పరిరక్షణ, స్వయం ప్రతిపత్తి, విరాళాలు ముడుపులు దేవస్థానానికి ఖర్చు చేయాలన్న డిమాండు, దేవాలయాలలో విధులు నిర్వహిస్తున్న అన్యమతస్తులను తొలగించడం, దేవాలయ ట్రస్ట్ బోర్డుల నియమాకంలో రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా హిందూ విశ్వాసాలు కలిగిన వారిని నియమించడం, దేవాలయాల ఆదాయం హిందూ ధర్మ ప్రచారానికి, సేవలకు వినియోగిం చాలని, హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి, రక్షణ, సంరక్షణ చేపట్టాలని డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, హిందువులలో అని ఐక్యత చాటడానికి, హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న హైందవ శంఖారావ సభకు తరలివచ్చి హిందు వుల ఐక్యత చాటడానికి అందరూ భాగస్వాములు కావాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రాంత విభాగ కేశవ్ జి, హిందూపురం ప్రాంత విభాగ శరత్, ప్రకాష్ గుప్తా, ఫణీంద్ర గౌడ్, నాగభూషణ్, వెంకటేష్, మహేష్, మహేష్ గుప్తా, సోము, బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కరాటే ధ్రువీకరణ పత్రాలు పంపిణీ



**కదిరిటౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని యోగివేమన బాలుర ఉన్నత పాఠశాలలో కియో జపాన్ షోటో ఖాన్ కరాటే డు అసో సియేషన్ ఇండియా ఆధ్వర్యంలోసత్యసాయి డిస్టిక్ స్టైల్ చీఫ్ మాస్టర్ అక్బర్ అలీ నిర్వహించిన కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్ లో 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చాకచక్యంగా పంచస్, కిక్స్ బ్లాకింగ్స్, సెల్ఫ్ డిఫెన్స్, టెక్నిక్స్ , నాంచాక్ రొటేషన్, టైల్స్ బ్రేకింగ్ ,కథస్ నిర్వహించారు. వీరందరికీ కరాటే డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మాస్టర్ అక్బర్ అలీ చేతుల మీదుగా విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను, బెల్స్ ని అందజేశారు. హనీషా, హసన్, అసద్ , అయిషా, అనస్, సమీరా, ఎల్లో బెల్ట్ సాధించగా. ప్రాక్షి, ఇషిత, మోక్షిత్ సాయి, బద్రి, ఆరెంజ్ బెల్ట్ సాధించారు. సుజిత్, హానిక, భవ్య, లోక్షిత, గ్రీన్ బెల్ట్ సాధిం చగా, ఫైజా, మిస్వాద్, బ్లూ బెల్ట్ సాధించారు. మొహ మ్మద్ అసద్.బ్రౌన్ బెల్ట్ సాధించగా దీక్షిత్, సనత్, నాజిష్, బ్లాక్ బెల్ట్ సాధించారు మాస్టర్ అక్బర్ అలీ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత దేశం కోసం ఉపయోగ పడేలా ఉండాలని అలాగే స్పోర్ట్స్ లో కూడా విద్యార్థులు రాణించాలని కరాటే బాక్సింగ్ స్కూల్ గేమ్స్ లో జాతీయస్థాయిలో గెలిచిన విద్యార్థులకు స్పోర్ట్స్ సర్టిఫికెట్ 3 శాతం రిజర్వేషన్ వల్ల బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీని విద్యార్థుల తల్లిదండ్రులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ రియాజ్, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



పరిగి మేజర్ న్యూస్:గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం మోద పంచాయితీ పరిధిలోని చర్లపల్లి బార్డర్లో ప్రత్యక్షమయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి (38) మృతదేహం ఉందని సమచారం అందిందని తెలిపారు. వెంటనే పోలిసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మోద విఆర్వో కంప్లైంట్ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు.

# భూకబ్జాదారులపై రెవెన్యూ అధికారులు స్పందించక పోతే ఉద్యమిస్తాం...

### – ఎమ్మార్పీయస్ పుల్లప్ప



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలంలోని చామలూరు 215,219 సర్వే నెంబరు ప్రభుత్వ భూములను సీతంబరి నాయుడు అనే వ్యక్తి భూకబ్జాకు పాల్పడుతున్నారని ఎమ్మార్పీయస్ జిల్లా ఉపాధ్యక్షులు రంగాపురం పుల్లప్ప విమర్శించారు.చామలురు పొలాలవో కొంతమంది వ్యక్తులను భూములను తక్కువ రేటుకు కొనుగోలు చేయడంతో పాటు 215,219 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమినీ ఆక్రమిస్తున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మండిపడ్డారు. రోడ్డు ప్రక్కన రెండు ఎకరాలు అక్రమించుకున్నారని వెంటనే ఆభూమిని పేదలకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 219 సర్వే నెంబర్లో చీనీ చెట్లు కూడా సాగు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బోర్డు పెట్టినా కూడా 215 సర్వే నెంబర్ లో సీతంబరి నాయుడు 10 ఎకరాలు ఆక్రమించుకున్న రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. 219 సర్వే నెంబర్లో 16 ఎకరాలలో 4 ఎకరాలు అక్రమించుకున్నా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవన్నారు. కబ్జాదారులు పదుల సంఖ్యలో ఎకరాలకు ఎకరాలు భూకబ్జాలకు పాల్పడుతున్నా ప్రభుత్వం అధికారులు చోద్యం చూస్తున్నారనీ విమర్శించారు. తక్షణమే తహశీల్దార్ ,ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని కబ్జాకు గురవుతున్న భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు.

# కానిస్టేబుల్ ఈవెంట్స్‌ను విజయవంతం చేద్దాం

- అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వానికి, పోలీసుశాఖకు మంచి పేరు తెద్దాం
- ఈనెల 30 నుంచి జనవరి 17 వరకు నిర్వహించే పోలీస్ ఫిజికల్ ఈవెంట్స్‌కు నీలం సంజీవరెడ్డి మైదానంలో ట్రైల్ రన్ సక్సెస్
- హాజరు కానున్న పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది
- అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలి - జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అందరూ సమిష్టిగా, సమర్ధవంతంగా పనిచేసి కానిస్టేబుల్ ఈవెంట్స్ను విజయవంతం చేద్దామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. కానిస్టేబుల్ దేహదారుధ్య పరీక్షలు అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వానికి, పోలీసుశాఖకు మంచి పేరు తెద్దామన్నారు. ఈనెల 30 నుంచి జనవరి 17 వ తేదీ వరకు నిర్వహించే పోలీస్ ఫిజికల్ ఈవెంట్స్ కు నీలం సంజీవరెడ్డి మైదానంలో ఈరోజు ట్రైల్ రన్ నిర్వహించారు. ఈవెంట్స్ లో పాల్గొనేందుకు వచ్చిన అభ్యర్థులు నీలం సంజీవరెడ్డి మైదానంలోకి ప్రవేశించే ద్వారం మొదలుకొని, ధ్రువపత్రాల పరిశీలన, ధ్రువపత్రాల కంప్యూటరీకరణ, దేహదారుధ్య పరీక్షలు ముగించుకొని వెళ్లే ద్వారం వరకు చేపట్టవలసిన ప్రక్రియకు సంబంధించి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులు మరియు ప్రతి ఒక్క ఈవెంట్ ట్రైల్ రన్ ను జిల్లా ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బందికి వారికి... విది విధానాలపై పలు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు అభ్యర్థులకు కేటాయించిన తేదీల్లో హాజరయ్యేలా సమయపాలన పాటిస్తూ తమతోపాటు అడ్మిట్ కార్డు, సంబంధిత సర్టిఫికెట్ల తీసుకోని రావాలన్నారు. దేహదారుధ్య పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు, 1600 మీటర్ల పరుగు, 100 మీటర్లు పరుగు, లాంగ్ జంప్ ఈవెంట్స్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అభ్యర్థుల కొరకు వైద్య శిబిరం, మంచినీరుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్), జిల్లాలోని డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



# అనంతలో.. న్యాయవాదుల ఆందోళన ఉద్రిక్తం



మృతి చెందిన సీనియర్ న్యాయవాది శేషాద్రి

## ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద వందలాదిగా బైఠాయింపు

- న్యాయవాది బివి శేషాద్రి మృతికి కారకులైన దోషులను శిక్షించాలని డిమాండ్
- ఎట్టికేలకు రాత్రి సమయంలో ప్రారంభమైన పంచనామా?
- పోలీసులు వర్సెస్ న్యాయవాదులుగా సాగిన ఘటన



**అనంతపురం, మేజర్ న్యూస్:** న్యాయవాదుల్లోనే కడిగిన ఆణిముత్యం ఆయన. ఎలాంటి వ్యసనాలు లేవు. లేనివారికి న్యాయం కోసం వచ్చే వారికి సహాయం చేయడమే ఆయన నైజం. అంతటి వ్యక్తి ఒక్కసారిగా ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోయారు. అదికూడా న్యాయం చేయాల్సిన పోలీస్ స్టేషన్లోనే విగత జీవిగా మారడంపై అనంతపురం జిల్లాలోని యావత్ న్యాయవాదులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. అయ్యో పాపం మా శేషాద్రి సారు అంటూ ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని ఒకవైపు డిమాండ్ చేస్తూనే, మరోవైపు మృతికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉదయం నుండి సాగిన ఆందోళన మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్దకు మృతదేహంతో చేరుకుంది. అక్కడే వందలాదిగా ప్రధాన రహదారి పైనే న్యాయవాదులు బైఠాయించి రెండు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలోని సిసి ఫుటేజ్ ఆధారంగా, మృతదేహానికి చేసే పంచనామా ఆధారంగా దోషులు ఎంతటి వారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. అయితే వీరి డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు అప్పటికప్పుడు స్పందించకపోవడంతో ఆందోళన ప్రధాన రోడ్డుపైనే న్యాయవాదులు బైఠాయించి అర్ధరాత్రి వరకు సాగింది. ఆందోళన మరింత ఉధృతం కావడంతో ఉన్నత వైద్య అధికారులు, పోలీస్ అధికారులు పంచనామా చేసేందుకు ద్వారాలు తెరిచారు. స్టేషన్ లోనే చనిపోయాడు ఋ ప్రత్యక్ష సాక్షి న్యాయవాది దామోదర్ ...పదేపదే పోలీస్ స్టేషన్ నుండి ఓ సివిల్ మ్యాటర్ విషయంలో తమ సీనియర్ గురువుగారైన బివి శేషాద్రి కి ఫోన్





వచ్చిందని, ఆయన అన్ని విషయాలకు స్పందించే మనస్తత్వం కలిగిన వారు కాబట్టే ఆయనతో పార్టీ ఆయన శిష్యులైన దామోదరైన నేను, మరో శిష్యుడు రాము వెళ్ళమన్నారు. అయితే స్టేషన్ లోకి పోవడం పోవడంతోనే అక్కడే ఉన్న ఓ ఎస్ ఐ తమ పట్ల దురుసుగా ప్రవర్తించి తమ సెల్ ఫోన్ లు లాక్కున్నాడని, మీరు అవసరం లేదు బయటకు వెళ్లండి అంటూ హుకుం జారీ చేసి, కేవలం తమ గురువుగారైన బివి శేషాద్రిని మాత్రమే రూమ్ లోకి పిలిపించుకొని వెళ్లారన్నారు. ఏం జరిగిందో గాని ఒక్కసారిగా ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ రూమ్ నుండి శబ్దం వచ్చిందని, మీ సార్ కళ్ళు తిరిగి పడిపోయాడు ఇక తీసుకొని వెళ్ళండి అంటూ పోలీస్ సిబ్బంది తమకు చెప్పడం, వారి నుండి ఎలాంటి సహాయం అందక పోయినప్పటికీ ఒక ఆటోలో తామే ఇద్దరం తీసుకొని వెళ్దాం అనుకునే సరికి అప్పటికే సీనియర్ న్యాయవాది అయిన శేషాద్రి లో ఎలాంటి చలనం కనిపించలేదన్నారు. అయితే తమను అక్కడ ఆ స్టేషన్ సిబ్బంది ఉండనివ్వకుండా పంపించేశారని , తీరా ఇప్పుడు స్టేషన్ బయట చనిపోయినట్లుగా ఒప్పుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షి ఒకరు మేజర్ న్యూస్ కు వివరణ ఇచ్చారు. తమ ప్రధాన డిమాండు అసలు అక్కడ ఏం జరిగింది అన్నది తెలియాలంటే పోలీస్ స్టేషన్ లోని సిసి ఫుటేజీ , ఆసుపత్రి పంచనామా రిపోర్టు తాము చెప్పే మాటలకు ప్రత్యక్ష రుజువుగా ప్రత్యక్ష సాక్షి వాదన. న్యాయం జరిగే వరకూ దశలవారీగా ఆందోళనలు ఋ అనంతపురం జిల్లా న్యాయవాదుల అసోసియేషన్ నాయకులు గోవిందరాజులు, వెంకట రాముడు ...సీనియర్ న్యాయవాది బీవీ. శేషాద్రి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, ఆయన మృతికి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించేంతవరకు రేపటి నుండి కూడా దశలవారీగా ఆందోళన చేస్తామని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోవిందరాజులు, వెంకట్ రాముడు, దాము, శ్రీనివాసరెడ్డి, సత్య, పుల్లయ్య బాబు, బాలకృష్ణ, చంద్ర, నారాయణరెడ్డి, హనుమన్న, శ్రీకాంత్, సాకే నరేష్, భూమిపుత్ర శ్రీహరి మూర్తి, తదితరులు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి నుండి న్యాయవాదులకు ఏ చిన్న కష్టం వచ్చినా ముందుండి పోరాడే వారిగా ఆ ఇద్దరు వెంకటరామూడు, గోవిందరాజులు పలువురిని పలువురు న్యాయవాదులు కొనియాడుతున్నారు.

### పోరాటం ఆగదు

**అసోసియేషన్ నాయకుడు, సీనియర్ న్యాయవాది వెంకటరాముడు**



ఆయన చాలా ఉత్తముడు, అంతటి వ్యక్తి ఈరోజు తమ చెంత భౌతికంగా లేకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని, ఆయన ఆత్మకు శాంతి కలగాలంటే దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించే వరకు తమ ఈ పోరాటం ఆగదని సీనియర్ న్యాయవాది వెంకటరాముడు అభిప్రాయం వ్యక్తం చేశారు. రేపటి నుండి కూడా మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకునేలా దసలవారీగా ఆందోళనలకు కూడా శ్రీకారం చుడతామని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుత్తి పట్టణం సిపిఐ ఆఫీసు నందు భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవంను సిపిఐ కార్యాలయం నుండి గాంధీ చౌక్, బస్టాండ్ వరకు ర్యాలీ అనంతరం సీపీఐ కార్యాలయం ముందు సభను నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి సీపీఐ పట్టం దర్శిరాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, అనంతపురం సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, కార్యవర్గ సభ్యులు గోవిందు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి పాల్గొన్నారు. సిపిఐ ఆఫీసు నందు జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కామ్రేడ్ జగదీష్ జండా ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ భారతదేశంలోని ప్రజలకు కార్మికులకు కర్షకులకు ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎర్రజెండా ముందుండి వారికి న్యాయం చేసేంతవరకు పోరాడుతుందని అలాంటి పార్టీలో మనం సభ్యులుగా ఉన్నందుకు చాలా గర్వించదగ్గ విషయం మన పెద్దలు అందించిన విప్లవ ఉద్యమాలను ముందుకు తీసుకుని పోయి ప్రజలందరికీ న్యాయం జరిగేంత వరకు నిరంతర పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామదాస్, సిపిఐ గుంతకల్లు నియోజకవర్గ సహాయ కార్యదర్శి దర్శిలు మహేష్, రమేష్, మండల సహాయ కార్యదర్శి మధుసూదన్ రావు, నజీర్, గుంతకల్ నాయకులు గోపీనాథ్, రాము రాయల్, రామంజి, ఎండి గౌస్, ఏఐఎస్ఎఫ్ వెంకట్ నాయక్, నాయకులు రామంజి, మల్లికార్జున, మహిళా సంఘం నాయకురాలు మహమ్మదా, మహబూబ్ తదిరులు పాల్గొనడం జరిగింది.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

# పేరుతో సైబర్ మోసాలు...

**ఆకర్షణీయ సందేశాలని క్లిక్ చేస్తే అసలుకే మోసం...**

**ప్రజలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి.. రాష్ట్ర వినియోగదారుల సమైక్య ప్రధాన కార్యదర్శి జి. సురేష్ కుమార్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో సైబర్ నేరగాళ్లు పంపే లింక్ లను క్లిక్ చేస్తే అసలుకే మోసం వస్తుందని.. ప్రజలు ఎంత జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సమైక్య ప్రధాన కార్యదర్శి జి. సురేష్ కుమార్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తెలివి మీరిపోయిన సైబర్ నేరగాళ్లు వివిధ సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని శుభాకాంక్షలు పేరిట పంపే లింక్ ల ను ఓపెన్ చేయడం ద్వారా ఇప్పటికే ఎంతోమంది కోట్లాది రూపాయలు పోగొట్టుకున్నారన్నారు. సైబర్ నేరగల ఉచ్చులో పడి డబ్బు కోల్పోయిన సంఘటనల్లో త్వరితగతిన ఫిర్యాదు చేయడం ద్వారా పోలీసులు ఎంతో కష్టపడి 50 శాతం మేరకు రికవరీ చేస్తున్నారని తెలిపారు. సైబర్ నెరగాలనించి డబ్బు రాబట్టడం ఎంతో కష్టతరమని ప్రజలు గుర్తించా లన్నారు. అప్రమత్తతే ఏకైక మార్గమని, అనవసర సందేశాలను, లింక్ లను ఓపెన్ చేయడం ద్వారా మన బ్యాంక్ అకౌంట్ లలో డబ్బు పూర్తిగా ఖాళీ అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి నవంబరు మధ్య ఆరు నెలల వ్యవధిలో వివిధ రకాల మోసాలతో ఏకంగా రూ.293 కోట్లు కొల్లగొట్టారు. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలోని "ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ)కి ఈ నేరాలపై ఏపీ నుంచి రోజుకు సగటున 138 మంది బాధితులు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. గత 6 నెలల్లో 25 వేల మంది ఫోన్కాల్స్ చేశారు. రాష్ట్రంలో సైబర్ నేరాల ఉధృతి ఎంత తీవ్రంగా ఉందో చెప్పేందుకు ఈ గణాంకాలు ఉదాహరణ మాత్రమే. ప్రధానంగా డిజిటల్ అరెస్టులు, కొరియర్లలో మాదకద్రవ్యాలు, ఆయుధాలున్నాయంటూ బెదిరిం పులు, యూపీఐ, ఆన్లైన్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డు మోసాలు, ఫిషింగ్, క్రిప్టో కరెన్సీ, బ్లాక్ ట్రేడింగ్లో పెట్టుబడులు, ఈ-కేవైసీల పేరిట, న్యూడ్ వీడియోకాల్స్ ద్వారా మోసాలకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయని తెలిపారు. కావున ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండడంతో పాటు సైబర్ దోపిడీకి గురయ్యామని తెలిసిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సురేష్ కుమార్ సూచించారు. రాష్ట్ర వినియోగదారుల సమైక్య ఆధ్వర్యంలో విస్తృతంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# గుంతకల్లు ఎఫ్‌సిఐ గోడౌన్ తనిఖీ

**గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కన్సూమర్ ఎఫైర్స్ ఫుడ్, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎపి డైరెక్టర్ వనగొంది విజయలక్ష్మి**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ మరియు ప్రైవేటు గోడనుల విషయాలు మా దృష్టికి వచ్చిన సందర్భంగా గుంతకల్లు భారత ఆహార భద్రత సంస్థ ఎఫ్సీఐ గోడెన్ లో ఉండే ధాన్యాన్ని పరిశీలించడం జరిగిందని, ఎఫ్‌సిఐ గోడన్‌లోని విషయం పై కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి వారి దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా ఆ విషయాన్ని తెలపడానికే విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఎఫైర్స్ ఫుడ్ , పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎపి డైరెక్టర్ వనగొంది విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్‌సిఐ గోడన్‌లను తనిఖీ చేసిన సందర్భంగా అక్కడ విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి ఎఫ్సీఐ గోడన్‌కి సంబంధించిన విషయాలన్నీ వారితో వివరించడం జరిగిందన్నారు. గుంతకల్లు ప్రైవేటు గూడన్లలో అధిక ఖర్చులు చూపించి లబ్ధి పొందుతున్న కారణంగా ఆ విషయాలన్నీ కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు దానికి స్పందించి దానికి సంబంధిత అధికారులతో విచారణ జరిపి సెంట్రల్ గోడన్లని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై వాళ్లకి అద్దెకు ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై వాళ్లు దాన్ని తీసుకోవడానికి ఇంట్రెస్ట్ చూపియడం లేదు. దానికి బదులుగా గత ప్రభుత్వం ప్రైవేట్ గోడౌనులని ప్రోత్సహించినారు. ప్రైవేట్ గోడౌనులను నిర్వహించుకుంటూ అధిక మొత్తంలో ఆర్థిక లావాదేవులను నడుపుతూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారు. ప్రజలకు ఎవరికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి లబ్ధిదారులు ఇబ్బంది పడుతూ ఉంటే, ఉదాహరణకి అంగనవాడిలో గాని, చౌక దుకాణాల్లో అంటే రేషన్ షాపులో ఇచ్చే సరకులు లో గాని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం లో, ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో లోని భోజన విషయాల గురించి, ఇబ్బంది పడుతుంటే.. మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పౌరసరఫరాల సమస్యలు మా దృష్టికి తీసుకొని వస్తే దాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి దాన్ని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

### అనారోగ్యంతో మృతి చెందిన

# తాడిపత్రి అర్బన్ ఎస్సై మృతదేహానికి అంత్యక్రియలు

**ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :**అనారోగ్యంతో మృతి చెందిన తాడిపత్రి అర్బన్ ఎస్సై నాగవీరయ్య మృతదేహానికి ఆదివారం తాడిపత్రి శివాలయం సమీపంలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. 1985 సంవత్సరంలో పోలీసుశాఖలో చేరిన నాగవీరయ్య కానిస్టేబుల్ నుండీ ఏఎస్సై వరకూ కర్నూలు జిల్లాలో పని చేశాడు. ఎస్సైగా పదోన్నతి పొందాక అనంతపురం జిల్లాలోని యాడికి, తాడిపత్రిలలో పనిచేస్తున్నాడు. గత కొన్నాళ్లుగా ఇతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ నిన్న చనిపోయాడు. ఈ మృతదేహాన్ని తాడిపత్రికి తరలించి అక్కడి శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ నాగవీరయ్య మృతి పట్ల ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. నాగవీరయ్యకు భార్య సరోజ, ఇద్దరు కొడుకులున్నారు. అంత్యక్రియలు కార్యక్రమంలో తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణిబాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, శివారెడ్డి, ఆనంద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సూర్యకుమార్, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, తాడిపత్రి అర్బన్ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఐటిఐ ప్రిన్సిపాల్ రామమూర్తికి

# ఘన సన్మానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నగరానికి చెందిన ప్రభుత్వ బాలుర ఐటిఐ ప్రిన్సిపాల్ చెన్నా రామ మూర్తి ని తెలుగు భాష మిత్రమండలి పోరుమా మిళ్ల శాఖ వారు ఘనంగా సన్మానిం చారు. ఆదివారం ఉదయం పోరుమా మిళ్ల డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కథ, కవిత, నవల- సాహితీ సమాలోచన సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగిం చారు. సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి రచించిన నవల కొండ పొలం - సామాజిక జీవన పోరాటం అన్న అంశంపై రామమూర్తి ప్రసంగించినం దుకు గాను ఆయనను దుశ్శాలువా, జ్ఞాపిక మరియు సర్టిఫికెట్ తో సన్మానించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు సాధించి ఇటీవల కొండ పొలం నవలకు రెండు లక్షల అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాహితీ సదస్సులో 12 మంది రచయితలు, విమర్శకులు పాల్గొని వెంకట రామిరెడ్డి వ్యాసంగా న్ని, తన రచనల విలువలపై విస్తృతంగా చర్చించారు. అందులో అనంతపురం వాసి కథా రచయిత చెన్నా రామమూర్తి పాల్గొని ప్రసంగిం చి సన్మానం స్వీకరించడం ఆనందంగా ఉందని ఐటిఐ ఉద్యోగులు, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి తదితరులు అభినందనలు తెలిపారు.

### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే

# ఎస్సీ వర్గీకరణను అమలలోకి తేవాలి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గత 30 సంవత్స రాలుగా మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్స్ 15%ను ఎస్సీ జాబితాలో ఉన్న 59 కులాలకు సమ న్యాయం జరుగుట కోసం జరిగిన పోరాటం వల్ల ఇటీవల సుప్రీం కోర్ట్ లో ఎస్సీ వర్గీకణ ఆయా రాష్ట్రాలు సేసుకోవడానికి తీర్పు వచ్చిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ వేసి ఆ కమిషన్ జిల్లాలు తిరిగి ఎస్సీ కుల జనాభా తో పాటు అభిరుద్ధి వివరాలు సేకరిస్తున్న సందర్భంలో రాష్ట్ర వ్యాపితంగా ఉన్న మాదిగ ఉద్యోగులు కామిషిన్ ను కలిసి అన్ని వివరాలు ఇవ్వాలని. ముఖ్యంగా ఈ నెల 31 వ తేదీ లోగ సచివాలయం కు వెళ్లి తమ యొక్క కులం రికార్డ్స్ లో కరెక్ట్ గ నమోదు చేఇంచు కోవాలని.మాదిగ ఉద్యోగుల సమైక్య కమిటీ తీర్మానించడం జరిగింది .అలాగే రాష్ట్ర ప్రభుత్వం వీలైన తొందరలో ఎస్సీ వర్గీకరణ చేయాలనీ కోరడం జరిగింది

### మాజీ ఎంపీటీసీ చంద్రప్పకు

# నివాళులర్పించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ..

**రొళ్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల కొత్తపల్లి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ చంద్రప్ప అనారోగ్యంతో మృతి చెందారు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అక్కడికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తెదేప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2024 సం..జిల్లాలో పక్కాగా శాంతిభద్రతల పరిరక్షణ..

**– జిల్లా పోలీసుల విధులు బేష్**

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఈ ఏడాది ఐ.పి.సి, సీఆర్పీసి, మిస్సింగు కేసులు తగ్గుముఖం. జిల్లాలో ఈ ఏడాది ఐ.పి.సి, సీఆర్పీసి, మిస్సింగు కేసులు తగ్గాయి. ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విస్తృతం చేయడం వల్ల అక్రమ మద్యం, గ్యాంబ్లింగ్, ఇసుక అక్రమ రవాణ కేసులు అధికంగా నమోదు చేయడం వల్ల స్పెషల్ లోకల్ లాస్ కేసులు పాక్షికంగా పెరిగాయి.

లి దేహ సంబంధిత నేరాలు( %దీశీఁఅశ్రీఎ ఎతీఅఎవ%) : 2023 సంవత్సరంలో హత్యలు, హత్యాయత్నాలు, రైటింగ్, కిడ్నాప్, హర్ట్ కేసులు కలిపి 956 నమోదు కాగా.... 2024 లో 1051 నమోదయ్యాయి.

**ప్రాపర్టీ క్రైం రికవరీలో 51 శాతం పురోగతి :**

రాబరీ, పగలు మరియు రాత్రి దొంగతనాలు, సాధారణ దొంగతనాలు కలిపి జిల్లాలో ఈ ఏడాది 529 నమోదు చేయగా 289 కేసులను ఛేదించారు. నమోదు చేసిన కేసులలో రూ. 7,31,69,765/- ప్రజలు సొమ్ము పోగొట్టుకోగా ఇందులో రూ. 3,76,22,920/- రికవరీ చేశారు.

**నోటబుల్ రికవరీలు :**

జిల్లాలో అనంతపురం నాల్గవ పట్టణం, కూడేరు, గార్లదిన్నె పోలీసు స్టేషన్ల పరిధిల్లో జరిగిన ఏటిఎం సెంటర్స్ లో దొంగతనాలను అనంత పోలీసులు ఛేదించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, ఫుటేజీలను విశ్లేషించడం లాంటి చర్యలతో హర్యాన, రాజస్థిన్ రాష్ట్రాలకు చెందిన ఐదుగురి అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశారు.

అనంతపురం సిసిఎస్ %ఉ% రూరల్ పోలీసులు సంయుక్తంగా అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి రూ. 22 లక్షలు విలువ చేసే 31 తులాల బంగారు రికవరీ చేశారు. 15 కేసులు ఛేదించారు అనంతపురం సిసిఎస్ రూరల్ పోలీసులు సంయుక్తంగా రైతుల వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించిన ట్రాన్సుఫార్మర్ల నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి 680 కిలోల రాగి మరియు అల్యు మినియం వైర్లు స్వాధీనం చేసుకున్నారు అనంతపురం సిసిఎస్ గార్లదిన్నె పోలీసులు సంయుక్తంగా ముగ్గురు అంతర్ జిల్లా ముఠాను అరెస్టు చేసి రూ. 16.55 లక్షలు విలువ చేసే బంగారు, వెండి వస్తువులు రికవరీ చేశారు.

**ఫోక్సో కేసులు 8 శాతం తగ్గింపు :**

మహిళలకు సంబంధించిన నేరాలు స్వల్పంగా పెరిగినా ఫోక్సో కేసులు మాత్రం 8 శాతం తగ్గాయి. మహిళా సంబంధిత నేరాలు స్వల్పంగా పెరగడానికి తక్షణమే స్పందించి కేసులు కడుతున్నారు. వరకట్న వేధింపులు, గృహహింస కేసులు పెరగడం కూడా కారణమే.

**గత ఏడాదితో పోల్చితే రోడ్డు ప్రమాదాలు 8 శాతం తగ్గుదల :**

ఫ్యాటల్ రోడ్డు ప్రమాదాలు గత ఏడాది 319 జరుగుగా ఈ ఏడాది 294 చోటు చేసుకున్నాయి.

**వైట్ కాలర్ నేరాలు 25 శాతం తగ్గుదల :**

ఛీటింగులు, నమ్మకద్రోహాలు, సైబర్ నేరాలు ఈ ఏడాది గత ఏడాదితో పోల్చితే 25 శాతం తగ్గాయి. గత ఏడాది 377 వైట్ కాలర్ నేరాలు జరుగగా... ఈ ఏడాది 283 మాత్రమే జరిగాయి

**లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తీవ్ర కృషి**

గత ఏడాది తరహానే ఈ సంవత్సరం కూడా లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి పోలీసులు తీవ్ర కృషి చేశారు. ఈ ఏడాది యు.ఐ, పి.టి మరియు పెట్టీ కేసులు 10,933 కేసులు పరిష్కారం అయ్యేలా విధులు నిర్వర్తించారు.

**బాధితులకు న్యాయం... నిందితులకు శిక్షలు**

ఈ ఏడాది వివిధ కేసుల్లోని నిందితులకు కఠిన కారాగార శిక్షలు పడ్డాయి. మొత్తం 77 కేసుల్లో శిక్షలు విధిస్తూ తీర్పు వెలువరించగా ... వీటిల్లో రెండు జీవిత కాలాల శిక్ష - 01, జీవితఖైదులు - 11, పది సంవత్సరాల జైలు శిక్షలు-02, ఐదు సంవత్సరాల జైలు శిక్షలు-03, మూడు సంవత్సరాల జైలు శిక్షలు- 59 ఉన్నాయి.

**ఎన్ఫోర్స్మెంట్ వర్క్ :** ఈ ఏడాది 15 %చీణూ% కేసులు నమోదు చేసి 63 మందిని అరెస్టు చేశారు. రూ. 4.70 లక్షల విలువ చేసే 60.955 కిలోల గంజాయి, 33 సెల్ ఫోన్లు, రూ 38 వేల నగదు సీజ్ చేశారు. గంజాయి కట్టడికి ప్రత్యేకంగా జిల్లాలో టాస్క్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేసి రంగంలోకి దింపారు

1192 గ్యాంబ్లింగ్ కేసులు నమోదు చేసి 3,250 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. రూ. 1,98,37,629/- నగదు స్వాధీనం చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాల ఉల్లంఘనలపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు 14,029... డ్రంకన్ డ్రైవ్ 2314 కేసులు మరియు 1,09,038 ఎం.వి కేసులు నమోదు చేసి రూ. 2,40,18,966/- ల ఫైన్లు వేశారు. వీటిల్లో 7595 కేసులు డిస్పోజల్ చేసి ఫైన్ మొత్తం రూ.19,15,875/- లు ఉల్లంఘనదారుల నుండీ కట్టించారు

**జిల్లా స్పెషల్ బ్రాంచి విభాగం మెరుగైన పనితీరు:**

ఈ ఏడాది జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది 13,901 పాసుపోర్టులు, 1,193 జాబ్, 29 పోలీస్ సర్టిఫికెట్లు మరియు 1,476 ఫారినర్స్ సర్వీస్ దరఖాస్తులను పారదర్శకంగా వెరిఫికేషన్ చేశారు. బాగా పని చేశారు.

**డయల్ - 100/112 కాల్స్ కు తక్షణ స్పందన :**

ఈ ఏడాది డయల్ - 100/112 కు వచ్చిన కాల్స్ 20,346 కు జిల్లా పోలీస్ సిబ్బంది నిర్ణీత సమయంలో ఘటనా స్థలాలకు వెళ్లి చర్యలు తీసుకున్నారు. ఆవరేజ్ రెస్పాన్స్ టైం 12 నిముషాలు, అర్బన్ ప్రాంతాలలో 6 నిముషాలు, రూరల్ ఏరియాలలో 18 నిముషాలు రెస్పాన్స్ టైంలో బాధితులకు పరిష్కారం చూపారు. వీటిల్లో 626 కేసులు కూడా నమోదు చేశారు. డయల్-100, బ్లూకోల్ట్స్ బృందాలతో బాధిత ప్రజలు సకాలంలో ఊరట పొందారు. రక్షక్, హైవే పెట్రోలింగ్ బృందాలను వాడుతున్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలో మంచి స్పందన లభించింది. మొత్తం 1579 పిటీషన్లు రాగా వీటిల్లో 1417 పిటీషన్లకు పరిష్కారం చూపారు. మిగితా 162 పిటీషన్లు ఆస్తి తగాదాలు, రస్తా వివాదాలు, తదితరాలకు సంబంధించినవి. ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు చాట్ బాట్/ సేవల ద్వారా రూ. 19.16 కోట్ల విలువ చేసే 10,501 మొబైల్ ఫోన్లను బాధిత ప్రజలకు అప్పగించారు. ఇందులో అనంతపురం జిల్లా ప్రజలకు 6,770.... ఇతర జిల్లాల ప్రజలకు 2,575... ఇతర రాష్ట్రాల ప్రజలకు 1,156 మొబైల్ ఫోన్లు అందజేశారు.

**ఆపరేషన్ స్వేచ్ఛ... 17 మంది పిల్లలకు విముక్తి... తల్లిదండ్రులకు అప్పగింత**

మైనర్లను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని... అలాంటి మైనర్లకు పని చేసే చోటు నుండీ విముక్తి కల్పించాలని భావించి పోలీసులు మరియు లేబర్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగపు అధికారులు ఆపరేషన్ స్వేచ్ఛ ను ఈ ఏడాది 4 సార్లు నిర్వహించారు. వివిధ పరిశ్రమలు, దుకాణాలలో పని చేస్తున్న 17 మంది మైనర్లకు విముక్తి కల్పించి ఆయా తల్లిదండ్రులకు అప్పగించారు.

**జిల్లా కేంద్రంతో పాటు మున్సిపల్ పట్టణాలు శివారు ప్రదేశాలలో డ్రోన్లతో నిఘా**

అనంతపురం జిల్లాతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి తదితర మున్సిపాలిటీ పట్టణంలోని శివారు ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టు కోసం జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకించి డ్రోన్లను రంగంలోకి దింపారు. బహిరంగంగా మద్యం సేవించి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారిని, గంజాయి సేవించే వారిని, ఈవ్ టీజర్స్ ను డ్రోన్ల ద్వారా పసిగట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోలీసులు కృషి చేస్తున్నారు. పోలీసులు వెళ్లలేని పొదలలోకి, అటవీ ప్రాంతంలోకి డ్రోన్లు వెళ్లడం వల్ల ఆయా ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా పూర్తిస్థాయిలో అడ్డుకట్టపడునుంది.

**అఫెండర్ సర్వేలెన్స్ :**

ఒక ప్రాంతంలో నేరాలు చేసి ఇంకో ప్రాంతంలో తలదాచుకునాలనుకున్న పాత నేరస్తుల కదలికలపై నిఘా వేయడం కోసం ఎస్పీ గారు అఫెండర్ సర్వేలెన్స్ యాప్ రూపొందించారు. పోలీసుల కళ్లుగప్పి తప్పించుకు తిరగాలనుకున్న దొంగలు, రౌడీషీటర్లు, హంతకులు, కిడ్నాపర్లు, తదితరులను సులువుగా కనిపెట్టే " అఫెండర్ సర్వేలెన్స్ " ద్వారా నేరస్తులను మానటిరింగ్ చేస్తున్నారు. పాత నేరస్తులపై నిఘా కొనసాగిస్తే అధిక శాతం నేరాలు నియంత్రించవచ్చనే ఉద్దేశ్యంతో ఈ యాప్ ను రూపొందించి జిల్లా పోలీసులు వినియోగిస్తున్నారు.

**హై అలెర్ట్ అప్లికేషన్ :**

సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి " హై అలెర్ట్ అప్లికేషన్ " ను జిల్లా ఎస్పీ గారు రూపొందించారు. జిల్లాలో ఎక్కడైనా రాబరీ, డెకాయిటీ, హత్య, చైన్ స్నాచింగు, కిడ్నాప్ , తదితర ఏదైనా అత్యవసర పరిస్థితులు లేదా ఘటనలు చోటుచేసుకున్నప్పుడు ... శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు వాటిని సద్దుమణచడం/అదుపు చేయడం కోసం ఒక్క సమాచారం ఈ యాప్ లో పంపితే చాలు జిల్లాలో ఉన్న అధికారులు, సిబ్బందికి సమాచారం క్షణాల్లో చేరుతుంది. హుటాహుటిన సిబ్బంది, అధికారులు ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిస్థితులను సద్దుమణిచేలా సమాయత్తం చేశారు. పోలీసు స్టేషన్ల పరిధుల పట్టింపు లేకుండా అందరూ ఏకకాలంలో అప్రమత్తమై జరిగిన ఘటనను ఛేదించేందుకు ప్రాధాన్యతగా సంసిద్ధులయ్యేలా రూపొందించారు. అత్యవసర పరిస్థితులు/ కీలక సందర్భాలలో జిల్లా ఎస్పీ ఈ యాప్ లో ఒక క్లిక్ చేస్తే చాలు సిబ్బంది సెల్ ఫోన్లలో సైరన్ మోగుతూ ఆదేశాలు వెళ్లనున్నాయి. దీంతో జిల్లా పోలీసు సిబ్బంది యావత్తు ఏకకాలంలో అప్రమత్తమై సులువుగా ఘటనలు ఛేదించే అవకాశముంది. ఈ యాప్ ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో చాలా ఉపయోగపడుతోంది.

**పోలీసుల గుడ్ వర్క్ :**

పండమేరు వరదనీటి ఉధృతి వల్ల ప్రాణ భయంతో మిద్దె ఎక్కిన ఐదుగురు గల కుటుంబాన్ని కాపాడిన అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒన్ టౌన్ పోలీసులు. ఆత్మకూరు మండలం వడ్డుపల్లి టోల్ ప్లాజ్ సమీపంలో హత్యకు గురైన గుర్తు తెలియని యువతి హత్య కేసును 24 గంటల్లో ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు అనంతపురం ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని హత్య కేసు మిస్టరీని ఛేదించి ఒకర్ని అరెస్టు చేసిన ఆత్మకూరు పోలీసులు జిల్లా సర్వజన ఆసుపత్రిలో 6 రోజుల పాప కిడ్నాప్ అయిన ఘటనను ఛాలెంజ్ గా తీసుకుని కేవలం 2 గంటల్లో ఛేదించి ఆ పసికందును ఆ తల్లిదండ్రులకు అప్పగించిన అనంత పోలీసులు. కనేకల్లు మండలం బెణకల్లులో దళితుల ఆలయ ప్రవేశం అడ్డుకున్న గ్రామస్తులపై కేసు నమోదు, తదితర చర్యలు తీసుకుని దళితుల్ని ఆలయ ప్రవేశం చేయించిన పోలీసులు, రాయదుర్గం బీఎస్పీ నాయకుడు కొల్లప్ప హత్య కేసును సాంకేతిక పరిజ్ఞానంతో ఆరు రోజుల్లో ఛేదించిన రాయదుర్గం రూరల్ పోలీసులు.

జిల్లా నలమూలల నుండీ ఆఫీస్ పరంగా వివిధ విధుల నిమిత్తం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు విచ్చేసిన పోలీసు సిబ్బంది కోసం తక్కువ ధరలతో అల్పాహారం, భోజనం అందిస్తున్న ఫుడ్ కోర్టు (క్యాంటీన్) ను తిరిగి ప్రారంభించి సిబ్బందికి ఇబ్బంది లేకుండా కృషి

మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం, క్రిస్టియన్, హిందూ పోలీస్ ల సంక్షేమంలో భాగంగా...శ్రీకోదండ రామాలయం కళ్యాణ మండపంలో వధూవరులకు ప్రత్యేక గదుల నిర్మాణం వచ్చే శ్రీరామనవమిలోపు పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ... షాదీఖానాలో నిరుపయోగంగా ఉన్న గదుల స్థానంలో నూతనంగా నిర్మాణాలు పూర్తిచేయడం... చర్చి విస్తరింపునకు ఎస్పీ ఆదేశాలు జారీ చేయడంతో సదరు పనులు మొదలు పెట్టేందుకు సిద్ధమైన అధికారులు

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం సంస్కరణలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వంలో సంస్కరణలు తీసుకువస్తుందని అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి టిడిపి నాయకులు వై మంజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గత ఆరు నెలలుగా ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం చేస్తున్న ప్రయత్నాలు పలుస్తున్నాయని, విద్యలో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ దిశగా సంస్కరణలు తీసుకొచ్చేందుకు ఆరు నెలల రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ ప్రజలకు ఆర్థిక స్వయం ఉపాధి కోసం ఉన్నతి పథకం , కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం అజయ్ పథకాల కింద సంయుక్తంగా 50% సబ్సిడీతో రూ.3 లక్షల విలువైన 4074 ప్యాసింజర్ ఆటోలను, 2685 మంది ఎస్సీ రైతులకు 50% రాయితీతో రూ.1.50 లక్షల విలువైన పవర్ స్పేయర్స్, మోటర్ ఇంజన్లను వ్యవసాయ పరికరాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని మంజు తెలిపారు. సంక్షేమ పథకాలను ఎస్సీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంజు తెలిపారు.

## ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఈ నెల 28న సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) రాప్తాడు నియోజకవర్గ మహాసభ లో నియోజక వర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో రాప్తాడు నియోజకవర్గ ఏఐవైఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా హరీష్, ధనుంజయ లతో పాటు 9 మంది ఆఫీస్ బ్యానర్లు, కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడు తూ రాప్తాడు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ ఉపాధ్యాయ అవకా శాలు కల్పనకు పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని తెలిపారు. రాయదుర్గం పట్టణంలో జనవరి 7వ తేదీన జరిగే ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా పోరాటం

## – ఆర్‌పిఎస్, ఆర్‌ఈఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. పోతుల నాగరాజు



**అనంతపురం మేజర్ న్యూస్:** రాజ్యాంగ పరిరక్షణ, జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు పెంచాలని పోరాటం చేయనున్నట్లు ఆర్ పి ఎస్, ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. పోతల నాగరాజు పేర్కొన్నారు. రిజర్వేషన్ల పరిరక్షణ సమితి(ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమావేశం ముఖ్య నేతలతో నిర్వహించారు. ఈ సమావేశం ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఆర్ నారాయణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్పిఎస్ , ఆర్ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లను పెంచాలని, ప్రైవేటు కరణ ఆపాలని డిమాండ్ చేశారు. ధనిక, పేద తేడాలు లేకుండా అందరికీ విద్య, వైద్యము అందేలా జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, సమావేశం తీర్మానం చేశారు. రిజర్వేషన్ ఉద్యోగస్తులు, ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఎస్ నాయకులు బాలరాజు, జీవి ఉజ్వల్, ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఓబులేసు మావిటి శ్రీరాములు, బి ఉమా శంకర్, పి మురళీమోహన్ ,మహిళ నాయకురాలు మంజుల, నంద్యాల నుంచి విచ్చేసిన శివరామకృష్ణ యాదవ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ నాగరాజు, డాక్టర్ సతీష్ కుమార్ ,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, చిత్తూరు అడ్వకేట్ డి వి.ముత్యాలు, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి చంద్రమోహన్ , ఆర్ ఇ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఆదినారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజా రమేష్ జిల్లా ప్రచార కార్యదర్శి జైపాల్, ఐటిఐ ప్రిన్సిపల్ జి యుగంధర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మల్లికార్జున, ఏ నాగభూషణం ఆర్ మహేష్ నాయక్ ,రామ మోహన్ ,సమాజ్ వాద్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, ఆర్.ఎం.పి.బి శివ రుద్రయ్య గౌడ ఆర్ ఇ ఎఫ్ జిల్లా ట్రెజరర్ఆ ర్ నాగేంద్ర, ఆర్ ఇ ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ శంకర్,ఎస్ వహీద్ భాషా, కే శ్రీరాములు, విద్యార్థి విభాగం నాయకులు ఎస్ జైపాల్ యాదవ్ ,వి రామకృష్ణ, జి కృష్ణమూర్తి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరాన్ని మద్యంతో ప్రారంభించవద్దు

**– జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ సాకే భాస్కర్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : 2025 నూతన సంవత్సరాన్ని మద్యముతో ప్రారంభించవద్దని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ సాకే భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సూర్య హై స్కూల్లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరములు సరదాగా ప్రారంభించిన దురాలవాట్ల ప్రభావం చాలా కాలం ఉంటుందని, కావున వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన మేరకు పాఠశాలల్లో కళాశాలలో గంజాయి, మాదకద్రవ్యాలు అమ్ముతున్నారని మీరు వాటి జోలికి వెళ్ళకూడదని వారు తెలిపారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచడానికి ప్రవచన కారులను సలహాదారులుగా కూడా పెట్టుకుంటున్నారని తెలిపారు. తదుపరి జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి హరి మాట్లాడుతూ అక్టోబర్ 16న 3,300 మద్యం దుకాణాలను పర్మిషన్ ఇస్తే డిసెంబర్ 9 నాటికి అంటే 55 రోజుల్లో 4,677కోట్ల రూపాయలు మద్యం అమ్మకాలు ఆంధ్ర రాష్ట్రంలో జరిగాయన్నరు. ఒకప్పుడు నెల్లూరులో ప్రారంభమైన సారా వ్యతిరేక పోరాట వెనుక జన విజ్ఞాన వేదిక ఉంది అని వారు గుర్తు చేశారు. కానీ ప్రభుత్వాలు కుట్ర మూలంగా అది నిర్వీర్యం అయిపోయిందని బాధను వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మాదకద్రవ్యాలని వాడకూడదు అంటుందే గానీ మద్యం కూడా అదే కోవలికి వస్తుందన్న విషయాన్ని మర్చిపోవడం దురదృష్టకరమని తెలిపారు. మద్యము మాదకద్రవ్యాలకు అలవాటు పడకూడదని తెలిపారు. మన కుటుంబంలో ఒకరో ఇద్దరో తాగే వారు ఉంటే, పిల్లల చదువు, ఆహారం పిల్లలలో ఉండే నిరాశ, నిర్లి ప్రతా ఇవన్నీ పరిశీలించాలన్నారు. మద్యం అలవాటు కావడం వలన హత్యలు, గొడవలు, ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ విక్రాంత్, డాక్టర్ సుధాకర్ రావు, జెవివి నాయకుడు బాలగంగాధర నాయక్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ బాబు, లక్ష్మీనారాయణ రెడ్డి ,లోకేష్, నరేంద్రబాబు, సురేష్ ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాదిగ దినోత్సవం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మన్నల పెద్దిరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదిగ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు మద్దులచెరువు మల్లి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ సాకే శంకర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గుల శ్రీనివాసులు హాజరై వారు మాట్లాడుతు మాదిగ జాతి దినోత్సవం యావత్ దళిత జాతి మాదిగ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యావత్ భారత దేశంలో మాదిగలందరూ ఉన్నతమైన ఆలోచన విధానాలు ఉన్నతమైన విధివిధానాలలో ఉండడం జరిగిందని, ఎందుకు కారణం భారతదేశంలో సమాజపరంగా చట్టాల పరంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ కారణం అన్నారు. సృష్టిలో భూమి మొదలైనప్పుడు జంబుద్వీపం అనే ఒక ఖండం అధినేత జాంబవంతుడు వారసులు మాదిగ జాతి బిడ్డలు అని ఆనాడు జంబుద్వీపంలో భాగమే నేడు మన భారతదేశం ఈ భారతదేశానికి మొదట అనేకమైన పరికరాలను సృష్టించినది మాదిగ జాతి ఆ జాతి గొప్పదనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. రాయలసీమ కళావేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే మల్లికార్జున, ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షులు చెన్నంపల్లి సూర్య ప్రకాష్, ఈ ఆర్ వెంకటేష్, దళిత సీనియర్ నాయకుడు వెంకటాపురం రాము,జిల్లా కార్యదర్శి వీరనారప్ప, చెనరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో పెనుకొండ పి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ నందు ఈ జనవరి 02 వ తేదీ నుండి డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు, కమ్యునికేషన్, సాఫ్ట్ స్కిల్స్ లో ఉచిత శిక్షణిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి హరికృష్ణ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలని కోరారు. శిక్షణ పొందుటకు పది, ఇంటర్, డిగ్రీ, ఆపై చదివిన యువతీ యువకులు అర్హులన్నారు. శిక్షణతో పాటు వీరికి సర్టిఫికెట్ బహు లా జాతీయ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి కల్గిన వారు కళాశాలలోని స్కిల్ హబ్ లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ కే. శివప్రసాద్ ఫోన్ నెంబర్ 9676706976కు సంప్రదించాలన్నారు.

# రూఫ్ టాప్ దాత తిప్పేస్వామికి సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దండు రోడ్డు లోని ఏకశిలా భారీ హనుమాన్ విగ్రహానికి నూతనంగా రూఫ్‌టాప్ ఏర్పాటు చేశారు. దాత గౌనిపల్లి తిప్పేస్వామి సొంతంగా రూ.9లక్షలతో దీనిని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయంలో దాత తిప్పేస్వామిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఏడాది ఫిబ్రవరి 14న ఏకశిలా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట జరిగిన విషయం తెలిసిందే. విగ్రహం ఎత్తు 37 అడుగులతో ఓపెన్ టాప్ గా ఉండడంతో ఇక్కడికి వచ్చే భక్తులు ఎండకు, వర్షానికి కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఆలయ కమిటీ విజ్ఞప్తి మేరకు తిప్పేస్వామి ఈ వసతిని కల్పించడం పై హర్షం వ్యక్తం అవుతుంది. సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నారాయణస్వామి, చౌడేష్, ప్రభాకర్, వెంకటేశప్ప, వెంకటేష్, నాగేంద్ర తో పాటు ముదిరెడ్డిపల్లికి చెందిన మంచాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం పట్టివేత



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలం పెడపల్లి తండా లో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఒక మహిళను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజు తెలిపారు. ఆదివారం ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, పెడపల్లి తండాలో అక్రమంగా కర్ణాటక మద్యం అవుతున్నట్లు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఒక మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి 40 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విషయ మై నిందితురాలపై కేసు నమోదు చేసి తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిం దన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉమా మనోహర్ రాజు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి లో పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వీరేష్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎలాంటి రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఎస్సై తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు అతివేగంగా నడపరాదని ఎక్కువ లోడుతో ప్రయాణి కులను తీసుకెళ్లరాదని తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవర్లు విధిగా తమ వెంట డ్రైవింగ్ లైసెన్సు, పొల్యూషన్,ఆర్ సి. ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరేష్, ఏఎస్ఐ బషీర్,కానిస్టేబుల్ శివకుమార్, నాగరాజు,హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు లేని నిరుపేదలకు పునరావాసం కల్పించండి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం స్థలము మంజూరు చేసి ఒక గృహాలు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్ పేర్కొన్నారు .ఆయన ఆదివారం కొత్తచెరువు ఆసుపత్రి వెనుక భాగాన నివసిస్తున్న పలు ఎస్సీ కుటుంబాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తచెరువు పంచాయతీ పరిధిలో ఆసుపత్రి వెనుక భాగాన 30 కుటుంబాలు కొత్తచెరువులోనే చాలా కాలం నుండి నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని వీరికి ఇంటి పట్టాలు, లేవని వారికి అదే స్థలంలో పట్టాల మంజూరు చేసి పక్కా గృహాలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సమావేశం సిపిఎం కొత్తచెరువు మండల పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సిపిఎం పట్టణ కార్యదర్శి బ్యా ల్ల అంజి కొత్తచెరువు మండల కార్యదర్శి అంకే ముత్యాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సభ్యులు పవన్ మహిళా సమైక్య శ్రావణి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాల మంజూరుకు చొరవ చూపండి

### – అర్బన్ ఎమ్మెల్యేకు ఏఐటీయూసీ నాయకుల విజ్ఞప్తి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరుకు చొరవ చూపాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ను ఆదివారం ఆయన కార్యాల యంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాశుద్ధ్య కార్మికులు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వీకే కృష్ణుడు, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా సర్వజన ఆస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికులకు ముంబై చెందిన ఏ వన్ కాంట్రాక్టర్ మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా పెండింగ్ పెట్టారని ఎమ్మెల్యేకు వివరించారు. మరో రెండు రోజులు గడిస్తే 4 నెలలు పూర్తవుతుందని, జీతాలు ఇలా నెలలు తరబడి పెండింగ్ పెడితే పండుగ పూట కార్మికులు కుటుంబాలను ఎలా పోషించుకుం టారని, ఈపీఎఫ్, ఈఎస్ఐ అమౌంట్ చెల్లించాలని, కాంట్రాక్టర్ గడువు కూడా ముగుస్తుం దని, సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరారు.ఎమ్మెల్యే స్పందిస్తూ కార్మికులకు రావాల్సిన పెండింగ్ జీతాలు, ఈపిఎఫ్, ఈ ఎస్ ఐ రావాల్సిన సొమ్ము ఇప్పించేలా మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వెంకటేష్, మెడికల్ కాలేజీ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి సాకే. పెద్దన్న ఎం. లక్ష్మీదేవి, ఫామిద తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన సిపిఐ అలుపెరుగని పోరాటాలు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలోనీ నవయుగ కాలనీలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల వేడుకలు నగర్ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సిపిఐ జెండాను నగర కార్యదర్శి శ్రీరాములు జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1925 కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావం నుంచి ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహించి , హక్కులను సాధిస్తూ ఎన్నో విజయాలను సాధించింది అన్నారు.ప్రజా పోరాటాల పార్టీగా నేటికి 99 వసంతాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలిపారు.సిపిఐ పార్టీ నాటి దేశ స్వతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వరకు కీలక పాత్ర పోషించి భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఒక్కటే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సీపీఐ నగర సహాయ కార్యదర్శి రమణ , ఆల్లి పీరా, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం బీడుపల్లి ఉన్నత పాఠశాల లో ఎస్ టి యు సత్యసాయి 78వ వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీ జి.హరిప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం లో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కరించడంలో చొరవ చూపడం లేదన్నారు. 12వ పిఆర్సి కమిషన్ నియమించి, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా 30% మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ /జిపిఎస్ లను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ లో ఉన్న 25 వేల కోట్ల రూపాయల బకాయిలను మంజూరు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్ లుగా పదోన్నతులు కల్పించాలని మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కడియాల మురళి, రామమోహన్ మాట్లాడుతూ ఈహెచ్ఎస్ కార్డులు పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ ను అమలు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ 1998 ,2008 ఎంటీఎస్ ఉపాధ్యాయులకు




పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని ,దశలవారీగా వారిని రెగ్యులర్ చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పదవీ విరమణ వలన ఉన్నత పాఠశాలలో ఏర్పడిన సబ్జెక్టు టీచర్ల కొరతను విద్యా వాలంటీర్లను నియమించి తీర్చాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులను తగ్గించాలని, ఎంఈఓ-1 ఎంఈఓ-2 లకు సమాన అధికారాలను ఇవ్వాలని, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షన్ సౌలభ్యాలు జాప్యం లేకుండా మంజూరు చేయాలని,పాఠశాల స్థాయిలో వివిధ రకాల యాపులను రద్దు చేయాలని, పండుగలు, సెలవు దినాలను మినహాయించి పదో తరగతి విద్యార్థులకు యాక్షన్ ప్లాన్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీ వేమయ్య, సీనియర్ నాయకులు బి.ఎన్.ప్రసాద్, వెంకటేశ్వర్లు , జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులకు ఎస్ టి యు నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎస్టియు వార్షిక కౌన్సిల్ సమావేశంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్న ఉపాధ్యాయులకు . వృత్తి యందు నిబద్ధతతో, అకుంటిత దీక్షతో అహర్నిశలు పిల్లల విద్యాభివృద్ధి కోసం తపించిన గురువులను గౌరవించి సన్మానించడం మన సాంస్కృతిలో భాగమన్నారు. జిల్లావ్యాప్తంగా రాష్ట్ర జిల్లాస్థాయిలో ఉత్తమ గురువులుగా అవార్డు పొందిన తరుగు చన్న కృష్ణారెడ్డి ,రవి నాయక్ ,నఫీసా, నాగభూషణం,రామమూర్తి, కే చంద్రశేఖర్, సుధాకర్, మహమ్మద్ ఇషాక్ ,ఎం చంద్రశేఖర్ ,బీలు నాయక్




,సరస్వతమ్మ ,ఎం సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు కడియాల మురళి, రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వర్లు, బియన్ ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీప్రసాద్, ఆదినారాయణ సుధాకర్, జిల్లా కార్యదర్శులు సంపత్ కుమార్ ,వెంగమ నాయుడు ,రవిచంద్ర వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

### – 12తులాల బంగారు, ద్విచక్రవాహనం స్వాధీనం – డిఎస్పీ వెంకటేశ్వరులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలంలో వివిధ ప్రాంతాలలో చోరీలకు పాల్పడ్డ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 12తులాల బంగారు, 1ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లుగా డిఎస్పీ వెంకటేశ్వర్లు తెలియజేశారు. పోలీసు స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేపాక్షి మండలానికి చెందిన సింహాద్రి, శివకుమార్, శ్రీహరి అనే ముగ్గురు నిందితులు పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా అమాయకులైన ముసలివారైన మహిళల నుండి బంగారు తస్కరించడంతో పాటు ఇంట్లో దోపిడి పాల్పడటం జరిగిందన్నారు. గత ఏప్రిల్లో పట్టణంలోని బూడిదిదిన్నెలో జయచంద్ర, వేణుగోపాల్ ఇళ్లలో తాళాలు పగలగొట్టి రెండు



బంగారు చైన్‌లు, ఒక జత కమ్మలు, నాలుగు ఉంగరాలు చోరీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఆగస్టు నెలలో ఎముకలగుట్ల పల్లి గ్రామానికి చెందిన శివమ్మ నుండి ఒక మాంగళ్య చైన్, ప్రభుత్వాసుపత్రి దగ్గర ఒక మహిళ నుండి చెవి కమ్మలు దొంగలించడం జరిగిందన్నారు. నిందితులు పాలసముద్రం క్రాస్‌లో ఉన్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి అరెస్టు చేయడం జరిగిందని, వారి నుండి రూ.10లక్షలు విలువ చేసే 12తులాల బంగారంతో పాటు ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బోయశేఖర్, ఎస్సై బాబు , సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

- పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయి
- కదిరి డి.ఎస్.పి శివ నారాయణ స్వామి

కదిరి, మేజర్ న్యూస్ : 2025 నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపు కోవాలని కదిరి డిఎస్పి శివన్నా రాయణ స్వామి కోరారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ శివన్నారాయణ స్వామి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఈ నెల 31వ తేదీన అర్ధరాత్రి సమయంలో యువకులు మద్యం సేవించి వేగంగా వాహనాలు నడపడం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నూతన సంవత్సరం సందర్భంగా 12 గంటల నుండి 10 నిమిషాల పాటు వేడుకలు జరుపుకోవాలని, ఆ తర్వాత పోలీసులు వాహన తనిఖీలు చేపడతారని తెలియ జేశారు. మద్యం సేవించడం, రోడ్ల పై ఇష్టానుసారం ప్రవర్తించడం, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి శబ్దాలు వచ్చేలా వాహనాలు నడపడం వంటివి చేస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేం కు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపడతామని, ప్రజల భద్రత మా బాధ్యత అని డి.ఎస్.పి తెలియజేశారు. న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులు అంతా కలిసి మెలిసి జరుపుకోవాలని ఎస్పీ కోరిక అంటూ వివరించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో గడపాలన్నది మా ఆకాంక్ష డి.ఎస్.పి తెలియజేశారు. తల్లిదండ్రుల సైతం తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, నూతన సంవత్సర వేడుకలు ఇంటిళ్లపాది జరుపుకోవాలని, రోడ్లపైకి ఎక్కువ సమయం తమ పిల్లలు గడపకుండా తల్లిదండ్రుల సైతం చర్యలు చేపట్టి పోలీసులకు సహకారం అందించా లని డీఎస్పీ తెలిపారు. అలాగే ప్రతి సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ప్రజలు తమ సమస్యలపై ఎస్సై, సీఐ, డి.ఎస్.పి వారి వారి కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డి.ఎస్.పి కోరారు. అలాగే కదిరి పట్టణం లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 100 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇప్పటికే 90 సీసీ కెమెరాలు వినియోగంలో ఉన్నట్లు డీఎస్పీ వివరించారు. నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఏ వాహనం ఎటు వెళ్లేది, ప్రమాదాలు కారణమైన వాహనాలు గుర్తింపు, వాటిపై క్షుణ్ణంగా తెలుసుకోవడం సాధ్యమవుతుందని డీఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ సీఐ నారాయణరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకు సిద్ధం కావాలి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. శింగనమల ఏఐవైఎఫ్ నియోజివర్గ 5 వ మహాసభ బుక్కరాయసముద్రం మండలం వాల్మీకి ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించారు.ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు టి. నారాయణ స్వామి ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సం దర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని.విద్య ,వైద్యం, ఉపాధి ,భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు గా గుర్తించినా విద్య వ్యాపారంగా మారిందని వైద్యం అందరికీ అందడంలేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు. వెనకబడిన జిల్లాలలో పరిశ్రమల స్థాపన వల్లే నిరుద్యోగ సమస్యలు అదిగిమిస్తారని,ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువకులు అందరికీ నెలకి మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న సుమారు ఏడు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.అనంతరం ఏఐవైఎఫ్ శింగనమల నియోజకవర్గం నూతన సమితి అధ్యక్షులుగా శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా సురేంద్ర, నాగార్జున, నాగరాజు, ప్రధానకార్యదర్శి డి.చందు సహాయ కార్యదర్శిలు వినయ, రాజేష్, నూర్ మహమ్మద్ 17 మంది తో కౌన్సిల్ సభ్యులను ప్రతిపాదన చేశారు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మాజీ ఏ ఐ వై ఫ్ నాయకులు నాగేంద్ర ప్రసాద్, విజయ్, ఈశ్వర్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కనకదాసు విగ్రహాన్నీ ఆవిష్కరించిన మంత్రి సవిత

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం హొన్నంపల్లి గ్రామనికి కురుబ కులస్తులు కోరిక మేరకు తనతండ్రి కీర్తి శేషులు మాజీ మంత్రి వర్యులు యస్ రామచంద్రరెడ్డి గారి జ్ఞాపకార్తం విగ్రహాన్ని విరాళంగా అందచేసిన మంత్రి సవిత ఈ సందర్భంగా ఆదివారం శ్రీ భక్త కనకదాసు విగ్రహన్నీ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబ కులస్తులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

